# తీన్మార్

నేటి వాస్తవాలు ...

తెలుగు దిన పత్రిక



తీన్మార్ మెల్కొల్పు
చట్టం & న్యాయం లపై.....
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తలపెట్టిన మెల్కొల్పు కార్యక్రమంలో
భాగస్వాములు కావాలని అనుకునే వారు
రచనలు, కవితలు & వ్యాసాలు
-: ఈ క్రింది మెయిల్ కి పంపించగలరు :-
teenmaardesk@gmail.com



హైదరాబాద్ | సంపుటి: 04 | సంచిక: 253 | పేజీలు : 8 | గురువారం 19 మార్చి 2026 | వెల : 6-00


# డ్రగ్స్ కేసులో వదిలే ప్రసక్తే లేదు

## సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

## ఢిల్లీ వేదికగా చిట్‌చాట్



తెలంగాణ బ్యూరో, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాజకీయ భవిష్యత్తు మరియు రాష్ట్రంలో సంచలనం రేపుతున్న డ్రగ్స్ కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన, బుధవారం మీడియాతో చిట్‌చాట్ చేస్తూ పలు ఆసక్తికర అంశాలను పంచుకున్నారు. రాష్ట్రంలో

- మిగతా 2లో



# డెస్క్, ఫీల్డ్ భేదం లేదు

- జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు
- శాసనమండలిలో మంత్రి పొంగులేటి కీలక ప్రకటన
- జర్నలిస్టుల వర్గీకరణపై అపోహలపై స్పష్టీకరణ



## భారత వ్యూహానికి తలవంచిన

# ఇరాన్



## అమెరికాకు షాక్.. దిక్కు తోచని స్థితిలో ట్రంప్

## 30 దేశాలను ఆదుకున్న మాస్టర్ డీల్

తెలంగాణ బ్యూరో, మార్చి 18 (తీన్మార్ న్యూస్)

ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై గరిష్ట ఒత్తిడి విధానాన్ని అమలు చేస్తూ, ఆంక్షల కొరడా ఝుళిపిస్తున్నారు. ఈ క్రమంలో ఇరాన్ తన సముద్ర జలాల గుండా వెళ్లే నౌకలపై ఆంక్షలు విధిస్తుండటంతో దాదాపు 30 దేశాల ఆర్థిక వ్యవస్థలు ఆందోళనలో పడ్డాయి. ?అయితే, భారత్ మాత్రం ఇరాన్‌తో ఉన్న తన దశాబ్దాల కాలపు మిత్రత్వాన్ని మరియు తన దౌత్య ప్రతిభను వాడుకుని సురక్షిత మార్గాన్ని ఏర్పాటు చేసుకుంది. భారత్ తన ఇంధన భద్రత కోసం కేవలం ఆంక్షలపై ఆధారపడకుండా, ఇరాన్‌లోని చాబహార్ పోర్ట్ అభివృద్ధికి భారీగా నిధులను వెచ్చించింది. ఇటీవల దాదాపు ?1000 కోట్లకు పైగా పెట్టుబడిని పూర్తి చేయడం ద్వారా, ఆ నౌకాశ్రయంపై తన పట్టును నిరూపించుకుంది. దీనివల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు:
సురక్షిత ప్రయాణం: భారత జెండా ఉన్న

- మిగతా 2లో

## శిశు మరణాల కట్టడిలో

# భారత్ భేష్



- ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిన వైనం
- ఐక్యరాజ్యసమితి ప్రశంసల జల్లు

2

# డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డిపై వేటు



- పార్టీ క్రమశిక్షణే ముఖ్యం
- రోహిత్ రెడ్డికి షోకాజ్ నోటీసులు
- పార్టీ నుండి తాత్కాలిక సస్పెన్షన్
- రేవంత్ సర్కార్ వైఫల్యాలపై కేటీఆర్ నిప్పులు

2

# వెలుగుమట్ల భూదాన్ భూములపై “హైకోర్టు కీలక తీర్పు”

## యథాస్థితిని కొనసాగింపుకు స్టేటస్ కో విధింపు

## బాధితులందరికీ న్యాయం జరగాలి

## జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు

హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూములపై తెలంగాణ హైకోర్టు స్టేటస్ కో విధించింది. భూదాన్ భూములపై యథాస్థితి కొనసాగించాలని ఆదేశించింది. నష్టపోయిన బాధితులందరికీ ఇండ్లు మంజూరు చేయాలని భూదాన్ భూముల బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు.. కేవలం 311 మంది మాత్రమే కాదు, అక్కడ ఇళ్ళు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ ఇండ్లు ఇవ్వాలని ఆదేశించింది. స్టేటస్ కో కొనసాగించాలని ఖమ్మం కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ ను ఆదేశించింది.



# తెలంగాణ సీఎస్ పదవీకాలం పొడిగింపు

## మరో 3 నెలల పాటు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం

హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్):




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణా రావు పదవీ కాలం పొడిగింపుపై ఉత్కంఠకు తెరపడింది. ఆయన పదవీ కాలాన్ని మరో 3 నెలల పాటు పొడిగిస్తూ కేంద్ర హోం శాఖ పరిధిలోని పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక సమాచారం అందింది. తాజా పరిణామాల నేపథ్యంలో జూన్ నెలాఖరు వరకు రామకృష్ణా రావు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగనున్నారు.

# దేశంలో తొలి ఎల్పీజీ గ్యాస్ ఏటీఎం



- ఏటీఎం నుంచే నేరుగా సిలిండర్
- బీపీసీఎల్ వినూత్న ప్రయోగం
- గురుగ్రామ్‌లో పైలట్ ప్రాజెక్టు ప్రారంభం




# డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డిపై వేటు

హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పైలట్ రోహిత్ రెడ్డి తప్పు చేసినందుకు పార్టీ చర్యలు తీసుకుందన్నారు. ఆయనకు షోకాజ్ నోటీసులు ఇచ్చామని తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. డ్రగ్ టెస్టులను నేను సిద్ధమని చెప్పానని మరి ఏమైందో అని ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడిన ఆయన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కాంగ్రెస్?లో అసంతృప్తి ఉన్నట్లుంది. ఆయన విషయంలో మేం ఎలాంటి చర్చలు చేయలేదన్నారు. ఎప్పుడు, ఎక్కడికి రావాలో కేసీఆర్ కు తెలుసని మమ్మల్నే తట్టుకోవట్లేదు ఇక వారికి కేసీఆర్ ఎందుకు అన్నారు.

**రాజీనామాకు కట్టుబడి ఉన్నా:**
రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చినట్లు భట్టి విక్రమార్క చెప్పారు. వడ్డీలేని రుణాలు ఇచ్చినట్లు ఉత్తర్వు చూపిస్తే రాజీనామా చేస్తానన్నాను. అందుకు నేను రాజీనామా చేయాలని సీతక్క అంటున్నారు. కానీ సీతక్క మాటల్లో అర్థం లేదన్నారు. సభను తప్పుదోవ పట్టించిన భట్టి రాజీనామా చేయాలా లేక నేను చేయాలా అని ప్రశ్నించారు. ఉత్తర్వులు చూపిస్తే రాజీనామాకు సిద్ధమన్న మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. మూసీ, హ్యామ్ రోడ్లలో అవినీతిపై మా ప్రభుత్వం వచ్చాక విచారణ చేపడతామన్నారు. పార్టీ మారి ఆ పార్టీ తరపున పోటీ చేసినా పట్టించుకోవడం లేదన్నారు. నిషేధిత భూములపై మంత్రి పొంగులేటి ఎందుకు నోరు మెదపట్లేదని నిలదీశారు. కోటి ఎకరాలు నిషేధిత భూముల జాబితాలో ఉన్నాయి.

**అధికారులు ఎక్కువ మాట్లాడుతున్నారు:**
మూసీ డీపీఆర్ విషయంలో మొత్తం ప్లేట్ మార్చారు. మంత్రుల కంటే అధికారులు ఎక్కువ మాట్లాడుతున్నారు. ఆరునూరైనా మూసీ ప్రాజెక్టు చేపడతామని అధికారి ఎలా చెబుతారు? అని ప్రశ్నించారు. మూసీ డీపీఆర్ ఉంటే సభలో ప్రవేశపెట్టాలని డీపీఆర్ ప్రవేశపెట్టకపోతే శ్రీధర్ బాబు సభా హక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేస్తామన్నారు. ప్రభుత్వం నడుపుతున్న వారు మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని ప్రణాళిక, డబ్బు లేకుండానే ఇండ్లు కూల్చేస్తున్నారని విమర్శించారు.

## తెలంగాణకు వరుణుడి గండం

**రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు**

**పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ**

హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్):



ఎండలతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు ఒక్కసారిగా మారిన వాతావరణం కాస్త ఉపశమనాన్ని కలిగిస్తుంది. కానీ రైతులకు మాత్రం తీరని నష్టాలను తెచ్చిపెట్టింది. ఈ క్రమంలో వాతావరణ శాఖ మరో అలర్ట్ జారీ చేసింది. ఆకాశంలో కొనసాగుతున్న ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రాబోయే మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా కామారెడ్డి, సిద్దిపేట, జనగాం జిల్లాలో వడగండ్ల వాన కురిసే అవకాశం ఉన్నందున ఆ జిల్లాలకు అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, గంటకు 40–50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వేసవి తాపం కారణంగా ఏర్పడే క్యుములోనింబస్ మేఘాల వల్ల ముఖ్యంగా సాయంత్రం సమయాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. ఈ అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 3 నుండి 4 డిగ్రీల వరకు తగ్గి ఎండల నుంచి ఉపశమనం లభించనుంది. అయితే, ఉరుములు మెరుపుల సమయంలో ప్రజలు చెట్ల కింద లేదా విద్యుత్ స్తంభాల వద్ద ఉండవద్దని, రైతులు తమ పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కూడా ఆకాశం మేఘావృతమై ఉండి, సాయంత్రం వేళల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

## రైతన్నకు ఉగాది కానుక

**ఈ నెల 22న రైతు భరోసా నిధుల విడుదల**

**70 లక్షల మంది ఖాతాల్లోకి నగదు**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

తెలంగాణ బ్యూరో, మార్చి 18 (తీన్మార్ న్యూస్):



ఉగాది కానుకగా ఈరోజు సిద్ధిపేట జిల్లా నర్మెటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఈ ఫ్యాక్టరీని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని, నర్మెటలో 3 రోజుల పాటు వ్యవసాయ ప్రదర్శన కూడా నిర్వహిస్తున్నామని ఈ ప్రదర్శనకు మంత్రులు, ప్రజా ప్రతినిధులందరి నీ ఆహ్వానించామన్నారు. బుధవారం మంత్రులతో కలిసి మీడియాతో మాట్లాడిన తుమ్మల రైతు భరోసాపై కీలక ప్రకటన చేశారు. ఈనెల 22న రైతు భరోసా నిధులను కూడా సీఎం విడుదల చేస్తారని వెల్లడించారు. 22న 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు జమ చేయబోతున్నామని తెలిపారు. ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ రైతు సంక్షేమ కార్యక్రమాలు ఆగవద్దని సీఎం చెప్పినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వానికి రైతాంగమే ప్రాధాన్యత అని చెప్పారు. ఎన్నికల్లో రాహుల్ గాంధీ హామీ ఇచ్చినట్లు రుణమాఫీ చేస్తామని చెప్పినట్లు చేసి చూపించామన్నారు.

**మొక్కజొన్న కొనుగోళ్లు**
మొక్క జొన్న కొనుగోళ్లపై ధర్నాలు చేయడం తేలికైన పని కానీ ధర్నాలు చేస్తున్నవారే కేంద్రంలో ఉన్నారని వారు కొనుగోలు చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయకపోయినా తెలంగాణ ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్లను బుధవారం నుంచి ప్రారంభించిందని చెప్పారు.

## కాంగ్రెస్‌లో పీసీసీ సెగలు

**జగ్గారెడ్డిపై వ్యాఖ్యల దుమారం**

**వివరణ ఇచ్చుకున్న మంత్రి కోమటిరెడ్డి**

తెలంగాణ బ్యూరో, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ కాంగ్రెస్లో పీసీసీ అధ్యక్ష పదవికి సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీలో దుమారాన్ని రేపాయి. ముఖ్యంగా ప్రస్తుత పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సామర్థ్యాన్ని తక్కువ చేసి చూపినట్లుగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయనే విమర్శలు రావడంతో, కోమటిరెడ్డి దీనిపై వివరణ ఇచ్చారు. సంగారెడ్డిలో జరిగిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో జగ్గారెడ్డి ఆర్గనైజింగ్ సామర్థ్యాన్ని మెచ్చుకుంటూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు వివాదానికి కేంద్రబిందువు అయ్యాయి. జగ్గారెడ్డి పీసీసీ చీఫ్ అయితే కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు వస్తాయని ఆయన అనడం, ప్రస్తుతం పదవిలో ఉన్న మహేష్ కుమార్ గౌడ్ను కించపరచడమేనని పార్టీ వర్గాల్లో చర్చ నడిచింది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పీసీసీ మార్పుపై ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ వివాదంపై స్పందించిన కోమటిరెడ్డి, ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్తో తనకు ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. మహేష్ కుమార్ గౌడ్ నాకు ఎన్ఎస్యూఐ రోజుల నుండి అత్యంత సన్నిహిత మిత్రుడు. ఆయన సారథ్యంలోనే గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించాం అని ఆయన ప్రశంసించారు. మహేష్ కుమార్పై తాను ఎలాంటి వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదని, కొందరు కావాలనే తన మాటలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంగారెడ్డి కార్యక్రమంలో తాను చేసిన వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని కోమటిరెడ్డి వివరించారు. అక్కడ జగ్గారెడ్డి చేసిన జనసమీకరణ, కార్యక్రమ నిర్వహణ తీరు చూసి ముగ్ధుడనై, భవిష్యత్తులో ఆయనకు పీసీసీ అయ్యే అర్హత ఉందని మాత్రమే చెప్పానని స్పష్టం చేశారు. ఇప్పుడున్న పీసీసీ అధ్యక్షుడిని తొలగించాలనే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని, జగ్గారెడ్డి పనితీరును మెచ్చుకోవడమే తన ప్రధాన ఉద్దేశమని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ వివరణతో పీసీసీ వివాదానికి తెరదించే ప్రయత్నం చేసినప్పటికీ, కాంగ్రెస్ పార్టీలో సీనియర్ల మధ్య ఉన్న అంతర్గత పోటీ మరోసారి బహిర్గతమైందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కోమటిరెడ్డి వివరణతో ప్రస్తుతానికి ఈ వివాదం సద్దుమణిగినట్లు కనిపిస్తోంది.

## డ్రగ్స్ కేసులో వదిలే ప్రసక్తే లేదు

-మొదటిపేజీ తరువాయి

ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాలకు సీఎం చెక్ పెట్టారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే 2028లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. జాతీయ స్థాయి పరిణామాలు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో 2029లోనే ఎన్నికలు జరిగే సూచనలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై సీరియస్

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి అత్యంత కఠినంగా స్పందించారు. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ఇప్పటికే 9 మంది అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కేసులో ఏలూరు ఎంపీ (పుట్టా మహేష్ కుమార్) పట్టుబడ్డారు. ఆయన స్టేషన్ బెయిల్ మీద బయట తిరుగుతున్నారు. ఇందులో మా ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదు, చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని స్పష్టం చేశారు.

డ్రగ్స్ ఫ్రీ తెలంగాణే లక్ష్యం

తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. డ్రగ్స్ విషయంలో ఎంతటి వారైనా సరే, ఉక్కుపాదంతో అణిచివేస్తాం. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలోని లోపాలను సరిదిద్దుతూ, వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు.

## డెస్క్, ఫీల్డ్ భేదం లేదు

హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్):



డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టులను వేరు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదని, నిజమైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నదే మా లక్ష్యం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు విపక్ష సభ్యులు జర్నలిస్టు సమస్యలపై అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన మంత్రి అక్రిడిటేషన్ల విషయంలో ప్రభుత్వం తొలుత 252 జీవోను ఇచ్చిందని అయితే జర్నలిస్టు సంఘాల నుంచి వచ్చిన ప్రతిపాదనలతో ఆ జీవోను సవరించి ఇచ్చామన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయములో కొంత మంది లేనిపోని అపోహలను సృష్టిస్తున్నారు. అందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఓ కమిటీని ఏర్పాటు చేశామని, ఇంకా ఏవైనా సవరణలు చేయాల్సిన అవసరం ఉంటే సర్క్యులర్ జారీ చేయడానికి కూడా ఈ ప్రభుత్వం భేషజాలకు వెళ్లబోదన్నారు.

**రెండు నెలల్లో డిజిటల్ మీడియా పాలసీ:**
వచ్చే రెండు, మూడు నెలల్లో డిజిటల్ మీడియా పాలసీని తీసుకు రాబోతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పాలసీ ఓ రూపానికి తీసుకువచ్చామని త్వరలోనే ఫైనల్ చేస్తామన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. కోర్టుల్లో ఆటంకాలు లేకుండా ఇళ్ల స్థలాల పంపిణీకి యోచిస్తున్నామన్నారు. జర్నలిస్టులుక ఇళ్ల స్థలాలపై ఇటీవల మహిళా దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారని అతి కొద్దిరోజుల్లోనే ఆ తీపికబురు వినిపిస్తామన్నారు. జర్నలిస్టుల ఉద్యోగాల భద్రతా విషయంలో ఈ ప్రభుత్వం వెనకడుగు వేయబోదన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు బిగ్ షాక్

**ఫ్యామిలీ ప్లానింగ్ స్పెషల్ ఇంక్రిమెంట్ రద్దు**

**బోర్డు తీర్మానంతో అమల్లోకి**

**టీజీఎస్ఆర్టీసీ కీలక సర్క్యులర్ జారీ**




హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బిగ్ షాక్ ఇచ్చింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద ఇచ్చే స్పెషల్ ఇంక్రిమెంట్‌ను రద్దు చేస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ బోర్డు తీర్మానం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ఇకపై ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించుకున్నా ఈ ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వబోమని యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ మేరకు టీజీఎస్ఆర్టీసీ సర్క్యులర్ జారీ చేసింది. ఫ్యామిలీ ప్లానింగ్ స్కీం కింద స్పెషల్ క్యాజువల్ లీవ్ మాత్రమే కొనసాగుతుందని తెలిపింది. ఆర్టీసీ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

## భారత వ్యూహానికి తలవంచిన ఇరాన్

-మొదటిపేజీ తరువాయి

నౌకలకు మరియు భారత్‌కు రష్యా నుండి వచ్చే చమురు నౌకలకు ఇరాన్ 'సేఫ్ పాసేజ్' కల్పించేలా ఒప్పందం కుదిరింది. రష్యా చమురుపై పట్టు: అమెరికా ఆంక్షలు విధిస్తున్నప్పటికీ, భారత్ తన అవసరాల కోసం రష్యా నుండి రాయితీపై చమురును దిగుమతి చేసుకునేందుకు మొగ్గు చూపుతోంది. దీనిపై ట్రంప్ అసహనం వ్యక్తం చేసినా, భారత్ తన జాతీయ ప్రయోజనాలకే పెద్దపీట వేసింది.

**ఆసియా దేశాల ఆశలు:**
థాయిలాండ్, మలేషియా మరియు ఇండోనేషియా వంటి దేశాలు ఇప్పుడు భారత్ వైపు చూస్తున్నాయి. అరేబియా సముద్రంలో భారత నౌకాదళం చూపిస్తున్న తెగువ, ఇరాన్‌తో జరుపుతున్న చర్చలు తమ నౌకలకు కూడా రక్షణ కల్పిస్తాయని ఆ దేశాలు భావిస్తున్నాయి.

**అమెరికాకు భారత్ స్పష్టమైన సంకేతం**
ఒకవైపు అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తూనే, మరోవైపు ఇరాన్ మరియు ఇజ్రాయెల్‌తో సమాంతరంగా చర్చలు జరపడం భారత్ అనుసరిస్తున్న బహుళ పక్ష దౌత్యంకు నిదర్శనం. ప్రపంచ దేశాలన్నీ అమెరికా మాటే వినాలని ట్రంప్ యత్నిస్తుంటే, భారత్ మాత్రం తన శక్తి సామర్థ్యాలతో అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక 'తిరుగులేని శక్తి'గా అవతరించింది.

**ప్రజా జీవనంపై ప్రభావం:**
?యుద్ధం కారణంగా గ్యాస్ మరియు పెట్రోల్ ధరలు పెరిగే అవకాశం ఉండటంతో, భారత్ ముందుగానే రష్యా మరియు ఇరాన్ మార్గాలను సుగమం చేసుకుంది. ఇది దేశంలోని సామాన్య ప్రజలపై పెట్రోల్ భారం పడకుండా చేసే ముందస్తు జాగ్రత్తగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. భారత్ తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం కేవలం ఒక ఒప్పందం మాత్రమే కాదు, అది ప్రపంచ దేశాలకు భారత్ ఇచ్చిన ఒక బలమైన సందేశం. "మా ప్రయోజనాలకు భంగం కలిగితే చూస్తూ ఊరుకోం" అని భారత్ చాటి చెప్పింది. రాబోయే రోజుల్లో భారత్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా ఎదగడానికి ఇలాంటి వ్యూహాత్మక నిర్ణయాలు ఎంతో దోహదపడతాయి.

## శిశు మరణాల కట్టడిలో భారత్ భేష్

న్యూ ఢిల్లీ, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

శిశుమరణాల రేటును తగ్గించడంలో భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఐక్యరాజ్యసమితి కితాబిచ్చింది. నవజాత శిశువులు, ఐదేళ్లలోపు పిల్లల మరణాల తగ్గింపులో భారత్ నిరంతరంగా పెద్ద ఎత్తున కృషి చేసినట్లు తాజాగా ఐక్యరాజ్యసమితి ఇంటర్–ఏజెన్సీ గ్రూప్ ఫర్ చైల్డ్ మార్టాలిటీ ఎస్టిమేషన్ 2025 నివేదిక వెల్లడించింది. ఈ విషయంలో భారత్ చేపట్టిన భారీ స్థాయి ఆరోగ్య సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. గడిచిన రెండు దశాబ్దాలుగా దక్షిణాసియా ప్రాంతంలో శిశు మరణాల రేటు గణనీయంగా తగ్గిందని, 1990తో పోలిస్తే ఐదేళ్లలోపు పిల్లల మరణాలు 76 శాతం తగ్గగా, 2000 సంవత్సరం నుండి ఈ తగ్గుదల 68 శాతంగా నమోదైందని పేర్కొంది. ఈ భారీ మార్పులో భారతదేశం కీలక పాత్ర పోషించిందని ప్రశంసించింది. 2000 సంవత్సరంలో ప్రతి 1,000 మంది సజీవ జననాలకు 92 గా ఉన్న మరణాల రేటు, 2024 నాటికి 32 కి తగ్గిపోయినట్లు స్పష్టం చేసింది.

**ప్రభుత్వ పథకాలే ఈ విజయానికి పునాదులు:**
చాలా వరకు శిశు మరణాలు సరైన చికిత్స లేదా నివారణ చర్యలతో అడ్డుకోవచ్చని ఈ నివేదిక స్పష్టం చేసింది. భారత్ ముఖ్యంగా నిమోనియా, అతిసారం (డయేరియా), మలేరియా, పుట్టుకతో వచ్చే ఇతర ఆరోగ్య సమస్యలను అరికట్టడంలో వ్యూహాత్మక నిర్ణయాలు అమలు చేస్తోందని తెలిపింది. భారతదేశంలో అమలవుతున్న పలు ఆరోగ్య కార్యక్రమాలు ఈ విజయానికి పునాదిగా నిలిచాయని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. సార్వత్రిక టీకా కార్యక్రమం మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరించబడ్డాయని గర్భిణీలు ఆసుపత్రుల్లోనే ప్రసవించేలా ప్రోత్సహిస్తోందని ఆసుపత్రుల్లో ప్రత్యేక శిశు సంరక్షణ కేంద్రాల ఏర్పాటును ప్రశంసించింది. భారతదేశం ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వల్ల లక్షలాది మంది చిన్నారుల ప్రాణాలు నిలబడుతున్నాయని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగితే భవిష్యత్తులో ఈ రేటు మరింత తగ్గే అవకాశం ఉందని నివేదిక ఆశాభావం వ్యక్తం చేసింది.

## దేశంలో తొలి ఎల్పీజీ గ్యాస్ ఏటీఎం

న్యూ ఢిల్లీ, మార్చి 18 (తీన్మార్ న్యూస్): గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ తీపికబురు చెప్పింది. సిలిండర్ బుక్ చేసి రోజుల తరబడి వేచి చూసే అవసరమే లేకుండా, ఏటీఎం నుంచి డబ్బులు డ్రా చేసినంత సులభంగా ఇకపై గ్యాస్ సిలిండర్లను పొందే సదుపాయాన్ని కల్పించారు. ఈ మేరక నార్త్ ఇండియాలో మొదటి 'ఎల్పీజీ గ్యాస్ ఏటీఎం' హర్యానాలోని గురుగ్రామ్‌లో ప్రారంభమైంది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా గురుగ్రామ్‌లో సోహ్నా, సెక్టార్ 33లోని 'సెంట్రల్ పార్క్ ఫ్లవర్ వ్యాలీ'లో ఈ స్మార్ట్ వెండింగ్ మిషన్‌ను ఏర్పాటు చేసింది.

**పధాన ప్రయోజనాలు**
అయితే, ఈ ఎల్పీజీ గ్యాస్ ఏటీఎం మిషన్ రోజులో 24 గంటలూ పనిచేస్తుంది. డెలివరీ బాయ్ ఎప్పుడు వస్తాడా అని వేచి చూడాల్సిన అవసరం లేదు. కేవలం రెండు నుంచి మూడు నిమిషాల వ్యవధిలోనే ఖాళీ సిలిండర్ ఇచ్చి నిండు సిలిండర్‌ను పొందవచ్చు ఈ ఏటీఎం ద్వారా 'కాంపోజిట్ సిలిండర్లను' అందిస్తున్నారు. ఇవి సాధారణ ఇనుప సిలిండర్ల 31 కేజీలు కంటే అందులో సగం బరువు అంటే సుమారు 15 కేజీలు మాత్రమే ఉంటాయి. ఈ సిలిండర్లు పారదర్శకంగా ఉండటం వల్ల లోపల గ్యాస్ ఎంత ఉందో వినియోగదారులు నేరుగా చూసుకోవచ్చు.


**సిలిండర్ ఇలా ఎలా తీసుకోవాలంటే**
ముందుగా ఎల్పీజీ గ్యాస్ ఏటీఎం మిషన్ వద్ద వినియోగదారులు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయాలి. అనంతరం మొబైల్‌కు వచ్చే ఓటీపీ ని ఎంటర్ చేసి వెరిఫై చేయాలి. ఖాళీ సిలిండర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాల్సి ఉంటుంది. యూపీఐ లేదా డెబిట్ కార్డ్ ద్వారా డిజిటల్ పేమెంట్ పూర్తి చేయాలి. పేమెంట్ పూర్తయిన వెంటనే మిషన్ నుంచి నిండు సిలిండర్ బయటకు వస్తుంది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న గ్యాస్ కొరత దృష్ట్యా వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా ఈ వినూత్న ప్రయోగాన్ని చేపట్టారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే త్వరలోనే దేశవ్యాప్తంగా మరిన్ని నగరాల్లో ఈ ఏటీఎంలను ఏర్పాటు చేయనున్నారు.

## సన్‌రైజర్స్ హైదరాబాద్ సంచలన నిర్ణయం

**ఎస్ఆర్‌హెచ్ కొత్త కెప్టెన్‌గా ఇషాన్ కిషన్**

**ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన రెగ్యులర్ కెప్టెన్**

హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్):




ఐపీఎల్– 2026 సీజన్ ప్రారంభానికి ముందే సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం సంచలన నిర్ణయం తీసుకుంది. జట్టు రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ వెన్నునొప్పి గాయంతో బాధపడుతుండటంతో, అతడి స్థానంలో యువ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌ను తాత్కాలిక కెప్టెన్‌గా నియమించింది. అయితే, పాట్ కమిన్స్ అందుబాటులోకి వచ్చే వరకు ఇషాన్ కిషన్ జట్టును నడిపించనున్నారు. అదేవిధంగా డ్యాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మకు వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ ఇద్దరు యువ ఆటగాళ్లు జట్టును ముందుండి నడిపించనున్నారు. ప్రస్తుతం వెన్నునొప్పి కారణంగా తన స్వదేశంలో వైద్యులు పర్యవేక్షణలో ప్యాట్ కమిన్స్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. అతను పూర్తిగా కోలుకున్న తర్వాతే జట్టులో చేరుతారని మేనేజ్‌మెంట్ స్పష్టం చేసింది. కాగా, ఈ నెల 28న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగే తొలి పోరులో సన్‌రైజర్స్ ఆర్మీని ఇషాన్ కిషన్ నడిపించనున్నారు. యువ ఆటగాళ్లకు కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా ఎస్ఆర్‌హెచ్ కొత్త వ్యూహంతో బరిలోకి దిగుతోంది.

??

# 'రాజకీయాల్లో విరమణ అంటూ ఉండదు'

రాజకీయాల్లో విరమణ అంటూ ఏమి ఉండదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ప్రసంగించిన మోదీ, పదవీవిరమణ చేసిన సభ్యులు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సభ నుంచి వెళ్లేవారు కొత్తగా వచ్చేవారికి స్ఫూర్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. సభలో చర్చలు జరిగేటప్పుడు ఎన్నో రకాలు వాదనలు జరుగుతాయన్న మోదీ, ప్రజా ప్రయోజనాల పరిరక్షణే వాటి అంతిమ లక్ష్యమన్నారు.

"సభలో వివిధ అంశాలపై చర్చలు జరుగుతాయి. వాటిలో ప్రతి సభ్యుడు ఒక ప్రత్యేక పాత్ర పోషిస్తారు. కొన్ని మంచితో పాటు చెడు అనుభవాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి సందర్భాల్లోనే పార్టీలకతీతంగా అందరిలో పరస్పర గౌరవ భావం ఏర్పడుతుంది. తమ పదవీ కాలం ముగిసి సభను వీడుతున్న సభ్యులకు నేను ఒక్కటి చెప్పాలనుకుంటున్నా. రాజకీయాల్లో ఎప్పుడు ముగింపు ఉండదు. మీ అనుభవాలు, మీ సేవలను దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది."

కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచన

హెచ్‌డీ దేవెగౌడ, మల్లిఖార్జున ఖర్గే, శరద్ పవార్ వంటి సీనియర్ నాయకుల నుంచి కొత్తగా ఎన్నికైన ఎంపీలు పాఠాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ సూచించారు. వీరంతా తమ జీవితంలో సగానికి పైగా పార్లమెంటరీ సేవలోనే గడిపారని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్? హరివంశ్?కు వీడ్కోలు తెలిపారు. సౌమ్యుడు, మృదుభాషి అయినా కఠిన నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా ఆయనను ప్రశంసించారు. విరామ సమయాల్లో కూడా



హరివంశ్ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ, జాతీయ ప్రాముఖ్యం గల అంశాలపై యువతతో మమేకమయ్యారని గుర్తు చేశారు.

" హెచ్‌డీ దేవెగౌడ, మల్లిఖార్జున ఖర్గే, శరద్ పవార్ తమ జీవితంలో సగానికి పైగా పార్లమెంటరీ సేవలో గడిపిన సీనియర్ నాయకులు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి పాఠాలు నేర్చుకోవాలి. సభలో హాస్యం, వ్యంగ్యానికి చాలా అవకాశం ఉందని మనం అప్పుడప్పుడు వింటూనే ఉంటాం. ఈ రోజుల్లో బహుశా అది క్రమంగా తగ్గుతోంది. కానీ మన అఠవాలే మాత్రం ఆ విషయంలో ఎప్పటికీ ఎవర్?గ్రీన్?గా నిలుస్తారు. ఆయన వ్యంగ్యం, హాస్యాన్ని అందిస్తూనే ఉంటారని నాకు పూర్తి నమ్మకం ఉంది."

**'పాత, కొత్త పార్లమెంట్ భవనాల్లో పనిచేసిన అరుదైన ఘనత సొంతం'**

పదవీ విరమణ చేస్తున్న కొందరు సభ్యులు పాత, కొత్త పార్లమెంట్ భవనాలు రెండింటిలోనూ పనిచేసిన అరుదైన ఘనతను సాధించారని మోదీ అన్నారు. జీవితాన్ని తీర్చిదిద్దుకోవడానికి ఆరేళ్ల రాజ్యసభ పదవీకాలం అమూల్యమైన అవకాశమని చెప్పారు.

**ప్రేమ మాతో పెళ్లి మోదీతో : ఖర్గే**

మరోవైపు రాజ్యసభలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ప్రసంగించిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలు, ప్రజా జీవితంలో ఉన్నవారు దేశానికి సేవ చేయాలనే తపనతో అలసిపోకుండా, పదవీ విరమణ చేయకుండా ఉంటారన్నారు. ఈ క్రమంలోనే మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడతో తనకు 54 ఏళ్లకు పైగా ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఉన్నవారు దేశానికి సేవ చేయాలనే తపనతో అలసిపోరు, విరమించుకోరు. నాకు దేవెగౌడ 54 ఏళ్ల ముందు నుంచి తెలుసు. నేను ఆయనతో చాలా కాలం పనిచేశాను. ఆ తర్వాత ఏమైందో నాకు తెలియదు. ఆయన మమ్మల్ని ప్రేమించి, మోదీని పెళ్లి చేసుకున్నారు." అంటూ చమత్కరించారు.

**26 స్థానాలు ఏకగ్రీవం**

కాగా, ఇటీవలె 10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాల భర్తీకి ఎన్నికల సంఘం నోటిఫికెషన్ ఇచ్చింది. ఇందులో 26 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగిలిన స్థానాలుకు పోలింగ్ నిర్వహించింది. ఇందులో బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్?, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్?, ూవీ చీఫ్ ఉపేంద్ర కుష్వాహా సహా పలువురు గెలిచారు. అటు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, ఆర్పీఐ (ఏ) అధినేత రాందాస్ అఠావలె, అన్నాడీఎంకే నాయకుడు తంబిదురై, కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ, బీజేపీ సీనియర్ నాయకుడు వినోద్ తావ్డే, తృణమూల్ నేత బాబుల్ సుప్రియో తదితరులు ఉన్నారు.

# రూ.1000 ఈపీఎఫ్ పెన్షన్ ఒక జోక్

ఉద్యోగ భవిష్య నిధి (ఈపీఎఫ్) కనీస పెన్షన్ ఇప్పటికీ రూ.1000 మాత్రమే ఉండటం ఒక జోక్ లాంటిదని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తప్పకుండా తగిన చర్యలను తీసుకోవాలని డిమాండ్ చేసింది. పెరిగిన ధరల దృష్ట్యా ఈపీఎఫ్ కనీస పెన్షన్ సరిపోదని, దీన్ని గౌరవప్రదమైన స్థాయికి పెంచాలని ఓ పార్లమెంటరీ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 12 ఏళ్ల మోదీ పాలనలో చాలా సామాజిక భద్రతా పథకాలను క్రమంగా బలహీనపర్చడం లేదా ఉద్దేశపూర్వకంగా విస్మరించడం జరిగిందని ఆయన ఆరోపించారు. ద్రవ్యోల్బణం పెరుగుతూపోతున్నా, ఈపీఎఫ్ కనీస పెన్షన్‌ను ఇప్పటిదాకా అస్సలు పెంచలేదన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా హిందీలో ట్వీట్ చేశారు.

**భారీ ద్రవ్యోల్బణంలో, అతి తక్కువ పెన్షన్**

"ఎంప్లాయీస్ పెన్షన్ స్కీం – 1995 ప్రకారం ఇప్పుడున్న కనీస నెలవారీ పెన్షన్ రూ.1000పై వెంటనే సమీక్ష నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంటరీ కమిటీ సిఫారసు చేసింది. కేవలం వెయ్యి రూపాయల కనీస పెన్షన్ నేటి అవసరాలను తీర్చలేదని కమిటీ నివేదించింది. నేటి జీవన వ్యయాలకు తగిన విధంగా, పెన్షనర్ల గౌరవప్రదమైన జీవితానికి ఉపయోగపడే స్థాయికి కనీస పెన్షన్‌ను పెంచాలని ఆ కమిటీ ప్రభుత్వానికి సూచించింది. కనీస పెన్షన్ ఇంత తక్కువగా ఉండటం వృద్ధులు, ఆర్థికంగా బలహీనులైన పెన్షనర్లను నేరుగా ప్రభావితం చేసింది. కేంద్ర ప్రభుత్వం తప్పుడు విధానాల వల్ల ఇప్పుడు ద్రవ్యోల్బణం తీవ్రస్థాయిలకు పెరిగిపోయింది. ఆరోగ్యసంరక్షణ వ్యయాలు కూడా చుక్కలను అంటాయి. నిత్యావసరాల ధరలు రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. ఇటువంటి తరుణంలో ఈపీఎఫ్ కనీస



పెన్షన్ రూ.1000 మాత్రమే ఉండటం ఒక జోక్ లాంటిది" అని ట్వీట్‌లో జైరాం రమేశ్ పేర్కొన్నారు.

మోదీ సరకార కే పిఛలే లగభగ 12 సాల కే కార్యకాల మేం సామాజిక సురక్షా కీ కఈ యోజనాఏం ధీరే-ధీరే కమజోర హోతీ చలీ గఈ హైం, యా ఉన్హేం జానబూఝకర కమజోర కర దియా గయా హై।

పేంశన జైసీ బునియాదీ సువిధా భీ లంబే సమయ సే బధ?తీ మహంగాఈ కే బావజూద లగభగ జస కీ తస బనీ హుఈ హై।

ఈ నివేదికతోనైనా ప్రభుత్వం చర్యలను చేపట్టాలి

"ఈపీఎఫ్ కనీస పెన్షన్ అంశం అనేది సామాజిక భద్రత, కోట్లాది మంది రిటైర్డ్ కార్మికులు, ఉద్యోగుల గౌరవప్రదమైన జీవితాలతో ముడిపడినది. కార్మికులు, టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఒక బీజేపీ లోక్‌సభ ఎంపీ సారథ్యంలో ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రూపొందించిన ఈ నివేదిక ఆధారంగానైనా ప్రభుత్వం చర్యలను చేపట్టాలి. ఇప్పటికైనా సర్కారు మేల్కొనాలి. కనీస పెన్షన్ పెంపు దిశగా అడుగులు వేయాలి" అని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.

కార్మిక సంఘాల డిమాండ్ : పార్లమెంటరీ కమిటీ అధ్యయనం

కార్మికులు, టెక్స్‌టైల్స్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గ్రాంట్ల డిమాండ్లపై 15వ నివేదికను ఇటీవలే కేంద్ర ప్రభుత్వానికి అందించింది. ప్రస్తుతం రూ.1000గా ఉన్న ఈపీఎఫ్ కనీస పెన్షన్‌పై వెంటనే సమీక్ష నిర్వహించాలని సర్కారుకు సిఫారసు చేసింది. ఈపీఎఫ్ కనీస నెలవారీ పెన్షన్‌ను రూ.7,500కు పెంచాలని కార్మిక, ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈమేరకు డిమాండ్‌తో మార్చి 9న దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మూడు రోజులు నిరసన తెలిపాయి. ఏళ్లు గడిచినా, జీవన వ్యయాలు, నిత్యావసరాల ధరలు భారీగా పెరిగినా కనీస పెన్షన్‌ను అందుకు అనుగుణంగా పెంచకపోవడాన్ని కార్మిక, ఉద్యోగ సంఘాలు తప్పుపడుతున్నాయి. దీనిపై ఈ సంఘాలు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పెద్దసంఖ్యలో వినతిపత్రాలను సమర్పించాయి. దేశంలో అత్యధిక సంఖ్యలో ఉన్న వృద్ధులు, నిరుపేద వర్గాల పెన్షనర్ల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఈపీఎఫ్ కనీస నెలవారీ పెన్షన్‌ను పెంచాలని కోరాయి. ఇదే అంశంపై కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ కూడా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి తన వాదనను వినిపించింది. ప్రస్తుతం ఈపీఎఫ్ పరిధిలో ఉన్న సభ్యులందరికీ 1.16 శాతం చొప్పున కంట్రిబ్యూషన్‌ను అందిస్తున్నామని కార్మిక శాఖ తెలిపింది. దీంతోపాటు ప్రతినెలా రూ.1000 కనీస పెన్షన్ చెల్లింపునకు నిధులనూ ప్రభుత్వమే సమకూరుస్తోందని పేర్కొంది. అయినప్పటికీ కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం పక్షానే పార్లమెంటరీ కమిటీ సిఫారసులు చేసింది. నెలవారీ కనీస పెన్షన్‌ను పెంచాలని కోరింది.

# రాజస్థాన్‌లో మినీ స్విట్జర్లాండ్
# ప్రీవెడ్డింగ్ షూట్‌లకు సూపర్- ఎంట్రన్స్ ఫ్రీ

రాజస్థాన్‌లో ఉన్న 'స్నో యార్డ్' చూపరులను ఆకట్టుకుంటోంది. ఒకప్పుడు పారిశ్రామిక వ్యర్థాల డంపింగ్ యార్డ్‌గా ఉన్న ఈ ప్రదేశం నేడు 'మినీ స్విట్జర్లాండ్'గా పేరు పొందింది. అలాగే ప్రస్తుతం రోజుకు వేలాది మంది పర్యటకులకు సందర్శనీయ ప్రదేశంగా మారిపోయింది. మార్బుల్ వ్యర్థాలతో ఏర్పడిన ఈ తెల్లటి మంచు వంటి ప్రదేశంలో ప్రీ వెడ్డింగ్ షూట్‌లు, సినిమా షూటింగ్స్ కూడా జరుగుతాయి. అంతలా 'స్నో యార్డ్' ప్రాచుర్యం పొందింది. ఈ క్రమంలో 'స్నో యార్డ్' ప్రత్యేకతలేంటి? దాన్ని సందర్శించాలంటే రుసుము చెల్లించాలా? 'మినీ స్విట్జర్లాండ్'గా పేరొందడానికి గల కారణాలేంటి? తదితర విషయాలు తెలుసుకుందాం. 'స్నో యార్డ్' సందర్శించడానికి ఎటువంటి ఎంట్రీ, పార్కింగ్ రుసుము కట్టాల్సిన అవసరం లేదు. వెహికల్‌పై వచ్చినవారు వాహన రిజిస్ట్రేషన్ నంబరును తప్పనిసరిగా నమోదు చేయాలి. కాగా, సాధారణ రోజులలో ఇక్కడకు 2,000–2,500 మంది టూరిస్టులు వస్తారు. వీకెండ్స్ (శని, ఆదివారాలు), హాలీడేస్‌లో రోజుకు 5,000– 6,000 మంది స్నో యార్డ్‌ను సందర్శిస్తారు. శీతాకాలంలో టూరిస్టుల సంఖ్య భారీగా పెరుగుతుంది. రోజుకు 10,000 మందికి పైగా పర్యటకులు ఈ ప్రదేశాన్ని చూడడానికి తరలివస్తారు.

**చిన్నారుల కోసం పార్క్**

స్నో యార్డ్‌లోకి ప్రవేశించగానే పిల్లలు ఆడుకోవడానికి ఒక పార్కు ఉంటుంది. అలాగే అడ్వెంచర్స్ కోరుకునేవారు రైడ్‌లు చేయవచ్చు. అయితే వీటిని రుసుము కట్టాల్సిందే. అలాగే ఆ ప్రాంతంలో గుర్రపు స్వారీ, జీప్ సఫారీలు చేయొచ్చు. స్నో యార్డ్ ప్రాంతానికి ఫుడ్‌కోర్ట్ కూడా ఉంది. ఇందులో పర్యటకులకు అనేక రకాల ఆహారం, పానీయాలు దొరుకుతాయి. ఫుడ్‌కోర్ట్‌ను దాటిన వెంటనే ఒక హెలిప్యాడ్ ఉంది. మరింత ముందుకు వెళితే విశాలమైన తెల్లని భూభాగం చాలా దూరం విస్తరించి ఉంటుంది.



వాటి మధ్యలో నీటితో నిండిన పెద్ద గోతులు కనిపిస్తాయి. అవన్నీ ప్రకృతి రమణీయతకు అద్దం పడతాయి. చూపరులను ఇట్టే కట్టిపడేస్తాయి. అయితే ఈ 'స్నో యార్డ్' అజ్మీర్ జిల్లా కిషన్‌గఢ్‌లో ఉంది. కిషన్‌గఢ్‌లోని మార్బుల్ మార్కెట్ ఆసియాలోనే అతిపెద్దది. అంతేకాకుండా గత దశాబ్ద కాలంగా ఇది గ్రానైట్ వ్యాపారానికి ఒక ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది. ఇది భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా గొప్ప ఖ్యాతిని సంపాదించుకుంది. ఇక్కడి నుంచి మార్బుల్స్ దిగుమతి, ఎగుమతి రెండూ జరుగుతాయి. అయితే కిషన్‌గఢ్‌లోనే ఒక్క మార్బుల్ గని కూడా లేకపోవడం గమనార్హం. కాగా, కిషన్‌గఢ్ మార్బుల్ అసోసియేషన్ 'స్నో యార్డ్' ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. అలాగే దాన్ని నిర్వహణను చూసుకుంటోంది. అయితే ఈ స్నో యార్డ్ ఏ ప్రణాళికాబద్ధమైన ప్రాజెక్ట్‌లో భాగంగా ఏర్పాటు చేయలేదు. ఒక వ్యర్థ ప్రదేశం నుంచి అగ్రశ్రేణి పర్యాటక ప్రదేశంగా రూపాంతరం చెందింది. ఇదే విషయం గురించి మార్బుల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సురేశ్ వివరించారు. "మార్బుల్ కటింగ్, పాలిషింగ్ తర్వాత మిగిలిన తెల్లటి స్లర్రీని నిర్వహించడానికి ఈ స్థలాన్ని 2005లో 322 బిఘాల (సుమారు 200 ఎకరాలు) విస్తీర్ణంలో పర్యావరణ అనుకూల డంపింగ్ యార్డ్‌గా అభివృద్ధి చేశారు. కాలక్రమేణా మార్బుల్ నుంచి వచ్చే సన్నని తెల్లని అవశేషం ఆ ప్రాంతమంతా వ్యాపించింది. వర్షపు నీటి కారణంగా ఆ తెల్లటి బురద మట్టి అడుగున చేరి, నేలపైన ఒక ప్రత్యేకమైన పొరగా ఏర్పడింది. ఆ తర్వాత ఈ ప్రాంతం మంచు క్షేత్రాలను పోలిన విశాలమైన తెల్లని ప్రదేశంగా మారి టూరిజం ప్లేస్‌గా అవతరించింది. గతంలో సన్నని మార్బుల్ ధూళి స్థానిక ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపేది. అయితే ఈ డంపింగ్ యార్డ్‌లో అతి సన్నని మార్బుల్ ధూళి పేరుకుపోయి నేలపై ఒక మందపాటి పొరగా ఏర్పడింది. ఇది సందర్శకులకు మినీ స్విట్జర్లాండ్‌లో ఉన్నామనే అనుభూతిని కలిగించే వాతావరణాన్ని సృష్టించింది. అసలైన డంపింగ్ యార్డును 'స్నో యార్డ్'గా మార్చిన తర్వాత మార్బుల్ స్లర్రీని పారవేయడం కోసం 2009లో 532 బిఘాల (330 ఎకరాలు) విస్తీర్ణంలో ప్రత్యేక డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేశారు." అని సురేశ్ స్పష్టం చేశారు. గత దశాబ్ద కాలంలో అజ్మీర్‌కు వచ్చే పర్యటకులకు స్నో యార్డ్ తప్పక సందర్శించవలసిన ప్రదేశంగా మారింది. పుష్కర్, అజ్మీర్ షరీఫ్ దర్గా, ఖాటు శ్యామ్ ఆలయం, సలాసర్ బాలాజీ ఆలయాన్ని సందర్శించే యాత్రికులు తరచుగా స్నో యార్డ్ తమ యాత్రా ప్రణాళికలో చేర్చుకుంటున్నారు.

## యూరియా యాప్ రైతన్నలకు శాపం

**స్మార్ట్‌ఫోన్లు లేక, యాప్ వాడకం తెలియక అవస్థలు**

**సర్కార్‌పై అసెంబ్లీలో వేముల ప్రశాంత్ రెడ్డి నిప్పులు**

హైదరాబాద్, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

కాంగ్రెస్ సర్కారు యూరియా యాప్ పేరుతో రైతులను వేధిస్తున్నదని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం అసెంబ్లీలో మాట్లాడిన ఆయన యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్రంలో 50 శాతం మంది రైతుల దగ్గర స్మార్ట్‌ఫోన్‌లు లేవని, ఇక స్మార్ట్ ఫోన్‌లు ఉన్న 50 శాతం మందిలో కూడా 50 శాతం మందికి యాప్‌ను ఎలా ఉపయోగించాలో తెలియదని అన్నారు. ఇలా మొత్తంగా 75 శాతం మంది రైతులు యూరియా యాప్‌తో ఇబ్బందులు పడుతున్నారని వేముల ప్రశాంత్‌రెడ్డి చెప్పారు. వారంతా మీ సేవా కేంద్రాలకు పోయి యూరియా బుక్ చేయించుకోవాల్సి వస్తున్నదని తెలిపారు. ఆ తర్వాత మరో రోజు వెళ్లి యూరియా తెచ్చుకోవాల్సి వస్తుందని అన్నారు. ఇలా రెండు రోజులు సమయం రైతుకు వృథా అవుతున్నదని చెప్పారు. ఇక ఒక దఫాలో 5 బస్తాల కంటే ఎక్కువ యూరియా ఇవ్వడంలేదని స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. దాంతో మూడు నాలుగు ఎకరాల్లో మక్క పంట వేసిన రైతు మూడు దఫాల్లో రెండేసి రోజుల చొప్పున మొత్తం ఆరు రోజులు యూరియా కోసం తిరగాల్సి వస్తున్నదని చెప్పారు. మండలానికి ఒక్క కేంద్రంలో మాత్రమే యురియా ఇస్తుండటంతో చాలా గ్రామాల రైతులు ఎక్కువ దూరం వెళ్లాల్సి వస్తుందని అన్నారు. కాబట్టి మండలానికి ఒక్కచోట మాత్రమే కాకుండా ఎక్కువచోట్ల యూరియా కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. దఫాకు 5 బస్తాల పరిమితిని ఎత్తేసి, రైతు వేసిన పంటకు ఎంత యూరియా అవసరమో అంతా ఒకేసారి ఇవ్వాలన్నారు.

## ఈడీ సోదాలను సీఎం అడ్డుకోవడం సరికాదు

బంగాల్ సీఎం మమతా బెనర్జీపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. జనవరి 8న కోల్‌కతాలోని ఐప్యాక్ కార్యాలయంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలను సీఎం మమత అడ్డుకొని, అంతరాయం కలిగించడాన్ని దేశ సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. అది హర్షించదగిన పరిణామం కాదని న్యాయమూర్తులు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్‌వీ అంజారియాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ అంశంపై ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు వింటూ భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ కామెంట్స్ చేసింది. ఈ విధమైన అసాధారణ పరిస్థితుల్లో ఈడీ సోదాలకు, విధి నిర్వహణకు ఆటంకం కలిగితే, దానికి ఒక రాజ్యాంగపరమైన పరిష్కారం అనేది లేని పరిస్థితి ఉండకూడదని బెంచ్ పేర్కొంది. ఒకవేళ భవిష్యత్తులో ఈడీ సోదాలకు వేరొక ముఖ్యమంత్రి అడ్డుతగిలితే పరిస్థితేంటి? ఈడీ ఎలాంటి రాజ్యాంగపరమైన పరిష్కారానికి నోచుకోకుండానే ఉండిపోవాలా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

సీఎం మమత, అధికారులపై కేసులు నమోదుచేయాలి: ఈడీ

ఎన్నికల సలహాలను అందించే ఐప్యాక్ సంస్థ చీఫ్ ప్రతీక్ జైన్ కోల్‌కతా నివాసంలో జనవరి 8న తాము చేసిన సోదాలను సీఎం మమతా బెనర్జీ అడ్డుకున్నారంటూ సుప్రీంకోర్టును ఈడీ ఆశ్రయించింది. తమ సోదాలు జరుగుతుండగానే ప్రతీక్ జైన్ నివాసంలోకి సీఎం ప్రవేశించి, ల్యాప్‌టాప్, ఫోన్, పలు డాక్యుమెంట్లను తీసుకెళ్లారని ఆరోపించింది. సీఎం హోదాలో ఉన్న మమతా బెనర్జీ ఇలా చేయడం తీవ్రమైన అధికార దుర్వినియోగమేనని సుప్రీంకోర్టుకు ఈడీ తెలిపింది. ఈవిధంగా వ్యవహరించినందుకు ముఖ్యమంత్రి మమతపై, ఆమెతో కలిసి ఈడీ దర్యాప్తుకు అంతరాయం కలిగించిన రాష్ట్ర అధికారులపై పోలీసు కేసులు నమోదు చేయాలని దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరింది.

**ఈడీకి పిటిషన్ వేసే అవకాశమివ్వడం సమాఖ్య వ్యవస్థకు ముప్పు: బంగాల్ ప్రభుత్వం**

ఈ వ్యవహారంలో బంగాల్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ అడ్వకేట్ శ్యామ్ దివాన్ వాదనలు వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్‌ను దాఖలు చేసే అవకాశాన్ని ఒక కేంద్ర ప్రభుత్వ విభాగానికి కల్పించడం అనేది దేశ సమాఖ్య వ్యవస్థకు ముప్పు లాంటిదని శ్యామ్ దివాన్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపై పిటిషన్లు వేసే హక్కు సీబీఐ, ఈడీ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ వంటి దర్యాప్తు సంస్థలకు లేదన్నారు. రాష్ట్రస్థాయి దర్యాప్తు సంస్థలైన సీఐడీ, విజిలెన్స్ కమిషన్, యాంటీ కరప్షన్ బ్యూరోలకు కూడా ఇలాంటి హక్కు లేదని ఆయన సుప్రీంకోర్టులో వాదన వినిపించారు.

**ముఖ్యమంత్రే సోదాలను అడ్డుకుంటే ఏం చేయాలి?**

ఈక్రమంలో న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా జోక్యం చేసుకొని కీలక ప్రశ్నలు అడిగారు. నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రే కేంద్ర దర్యాప్తు సంస్థ సోదాలను అడ్డుకునే అసాధారణ పరిస్థితులు తలెత్తితే ఏం చేయాలని ఆయన ప్రశ్నించారు. ఈ కేసులో తమ సోదాలను స్వయంగా సీఎం మమతా బెనర్జీయే అడ్డుకున్నారని కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ ఆరోపిస్తోందని న్యాయమూర్తి గుర్తుచేశారు. "ఒకవేళ ఆర్టికల్ 226ను అమలు చేయలేకపోతే, ఆర్టికల్ 32ను కూడా అమలు చేయలేరు. అలాంటప్పుడు ఎవరు నిర్ణయిస్తారు? భవిష్యత్తులో వేరొక ముఖ్యమంత్రి, వేరొక దర్యాప్తు సంస్థ సోదాలకు అడ్డుతగలొచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగపరమైన పరిష్కారమేంటి అనే విషయంలో శూన్యత ఉండకూడదు" అని న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా తెలిపారు.

**నేరుగా కేంద్ర ప్రభుత్వమే చర్యలను చేపట్టాలి: బంగాల్ ప్రభుత్వ అడ్వకేట్**


తదుపరిగా బంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది శ్యామ్ దివాన్ వాదనను కొనసాగిస్తూ, ఇలాంటి అంశాలకు రాజ్యాంగం ఒక పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర దర్యాప్తు సంస్థ సొంతంగా కాకుండా, నేరుగా కేంద్ర ప్రభుత్వమే తగిన చర్యలను చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యపై నెలకొన్న శూన్యత కారణంగా, విస్తృత ధర్మాసనం ద్వారా అధికారిక నిర్ణయం అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈవిధంగా దర్యాప్తు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వాలపై పిటిషన్లు వేసే అవకాశాన్ని కల్పిస్తే, ఇందులో కోర్టులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని న్యాయవాది శ్యామ్ దివాన్ చెప్పారు. దీనివల్ల దేశ సమాఖ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరిష్కారానికి నోచుకోని న్యాయవివాదాలకు దారితీస్తుందన్నారు. ఇక ఈ కేసుపై తదుపరి వాదనలను మార్చి 24న వింటామని సుప్రీంకోర్టు బెంచ్ తెలిపింది.

## 11ఏళ్ల బాలుడి గుండెకు అతుక్కున్న క్యాన్సర్ కణితి- తొలగించి వరల్డ్ రికార్డ్ సృష్టించిన వైద్యులు


ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వైద్యం అందదని, అక్కడ సర్జరీలు కష్టమేనని చాలా మంది ప్రజలు అపోహ పడుతుంటారు. ఇదీ తప్పుడు ఆలోచన అని నిరూపించారు ఛత్తీస్‌గఢ్‌లోని డాక్టర్ భీమ్‌రావ్ అంబేడ్కర్ మెమోరియల్ ఆస్పత్రి వైద్యులు. 11 ఏళ్ల బాలుడి గుండెకు అనుకుని ఉన్న అరుదైన క్యాన్సర్ కణితిని విజయవంతంగా తొలగించారు. ఈ క్రమంలో అత్యంత తక్కువ వయసున్న బాలుడికి ఈ తరహా చికిత్స చేసి ప్రపంచ రికార్డు సృష్టించారు. చంపాకు చెందిన ఆరో తరగతి విద్యార్థి సుమారు గత ఆరు నెలలుగా ఛాతీ నొప్పి, ఆయాసంతో బాధపడుతున్నాడు. రోగనిర్ధారణ పరీక్షల్లో అతని ఛాతీలో ఒక పెద్ద కణితి ఉన్నట్లు తేలింది. ఈ కణితి అతని గుండెకు, ప్రధాన ధమనులకు అతుక్కుని ఉన్నట్లు వైద్య పరీక్షల్లో వెల్లడైంది. ఈ క్రమంలో బాలుడి తల్లిదండ్రులు అనేక ఆస్పత్రులకు తీసుకెళ్లారు. అఖరికి డాక్టర్ భీమ్‌రావ్ అంబేడ్కర్ మెమోరియల్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడి వైద్యులు బాలుడికి సిటి స్కాన్ చేశారు. అప్పుడు ఆస్పత్రి వైద్యులు డాక్టర్ కృష్ణకాంత్ సాహు బాలుడి ఆరోగ్య పరిస్థితి గురించి అతడి కుటుంబ సభ్యులకు వివరంగా చెప్పారు. ఈ శస్త్రచికిత్స అత్యంత ప్రమాదకరమైనదని, ఈ సర్జరీ సమయంలో రోగి ప్రాణానికి ప్రమాదం వాటిల్లే అవకాశం కూడా ఉంటుందన్నారు. ఈ ఆపరేషన్‌ను మధ్యలోనే ఆపేయాల్సి రావొచ్చని వెల్లడించారు. అయితే బాలుడి కుటుంబసభ్యులు సర్జరీకి అంగీకరించారు. ఆపరేషన్ సమయంలో ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే ఎదుర్కోవడానికి వీలుగా ఒక హార్ట్- లంగ్ మెషీన్‌ను వైద్యులు సిద్ధంగా ఉంచారు. బీఆర్ అంబేద్కర్ ఆస్పత్రిలోని గుండె, ఛాతీ, రక్తనాళాల శస్త్రచికిత్స విభాగ అధిపతి డాక్టర్ కృష్ణకాంత్ సాహు నేతృత్వంలోని వైద్య బృందం సుమారు నాలుగు గంటల పాటు శ్రమించి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సర్జరీ సమయంలో రోగికి నాలుగు యూనిట్ల రక్తాన్ని ఎక్కించారు. శస్త్రచికిత్స అనంతరం కణితిని బయాప్సీ కోసం పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ రబియా పర్వీన్ సిద్ధిఖీ వద్దకు పంపారు. అప్పుడు రోగికి ఇన్వాసివ్ థైమిక్ కార్సినోమా (టైప్ బి థైమోమా, స్టేజ్ ఉందని తేలింది. ఆ తర్వాత ఆంకాలజీ విభాగం రోగికి 25 రేడియేషన్ థెరపీలను చేసింది. శస్త్రచికిత్స జరిగిన సుమారు ఆరు నెలల తర్వాత బాలుడు పూర్తిగా కోలుకున్నాడు. రెండు నెలల క్రితం తిరిగి పాఠశాలకు వెళ్లడం ప్రారంభించాడు. సర్జికల్ ఆంకాలజీపై జరిగిన జాతీయ సదస్సులో ఈ అరుదైన కేసు గురించి

# ఆర్థిక మాంద్యం తప్పదా?

పశ్చిమ ఆసియాలో యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరోసారి కుదుపునకు గురవుతోంది. వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిలో నెలకొన్న ప్రతిష్టంభన కేవలం ప్రాంతీయ ఉద్రిక్తత మాత్రమే కాదు, అది గ్లోబల్ ఎనర్జీ సంక్షోభానికి ప్రధాన హేతువుగా మారుతోంది. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికాల మధ్య కొనసాగుతున్న పోరు అంతర్జాతీయ చమురు మార్కెట్‌ను అతలాకుతలం చేస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలో బ్యారెల్‌కు 60 డాలర్లుగా ఉన్న ముడిచమురు ధర, సోమవారం నాటికి ఏకంగా 120 డాలర్లకు చేరుకోవడం ఆందోళనకరం. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ధరలు రెట్టింపు కావడం, 2022 నాటి రష్యా- ఉక్రెయిన్ యుద్ధం సృష్టించిన ప్రకంపనలను గుర్తుకు తెస్తోంది. ఇరాన్, ఒమన్ దేశాల మధ్య కేవలం 33 కిలోమీటర్ల వెడల్పున్న ఈ సన్నని జలమార్గం గుండానే ప్రపంచ చమురు, గ్యాస్ సరఫరాలో 20 శాతం సాగుతుంది. ప్రస్తుతం ఇక్కడ ఏర్పడిన అడ్డంకుల వల్ల కువైట్, ఇరాక్, యుఎఇ వంటి దేశాలు తమ చమురు ఎగుమతులను నిలిపివేయాల్సి వచ్చింది. సౌదీ అరేబియాకు చెందిన అరామ్‌కో సంస్థ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో సరఫరా చేయలేకపోతోంది. గ్యాస్ సరఫరాకు గ్రహణం చమురుతోపాటు ఎల్‌ఎన్‌జి సరఫరాపై కూడా నీలినీడలు కమ్ముకున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్‌ఎన్‌జి ఎగుమతి కేంద్రమైన ఖతార్‌లోని రాస్ లఫ్ఫాన్ ప్లాంట్‌పై డ్రోన్ దాడులు జరగడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. ఫలితంగా ఒక్క వారంలోనే గ్యాస్ దిగుమతులు 26% పడిపోయాయి. వేసవి సమీపిస్తున్న తరుణంలో ఆసియా దేశాలకు, నిల్వలు పెంచుకోవాల్సిన ఐరోపా దేశాలకు ఇది పెద్ద దెబ్బ. అమెరికా, ఆస్ట్రేలియా దేశాలు గ్యాస్ కొరతను తీర్చేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, సరఫరా గొలుసు తెగిపోవడంతో అవి ఎంతవరకు సఫలమవుతాయో వేచిచూడాలి. భారత్ తన చమురు అవసరాల్లో దాదాపు 85 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్నది. చమురు ధరలో ప్రతి 10 డాలర్ల పెంపు మన దేశ దిగుమతి బిల్లుపై సుమారు 12 నుండి 15 బిలియన్ డాలర్ల భారాన్ని మోపుతుంది. దీనివల్ల పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగి సామాన్యుడిపై భారం పడుతుంది. రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయి. ద్రవ్యోల్బణం పెరిగితే వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఉండదు. చమురు ధరలు పెరిగితే స్టాక్ మార్కెట్లు కుదేలవడం సహజం. ఈ యుద్ధం మొదలైనప్పటి నుండి భారత సెన్సెక్స్ సుమారు 5,100 పాయింట్లు నష్టపోవడం పెట్టుబడిదారుల్లో ఉన్న భయాందోళనలకు నిదర్శనం. కంపెనీల నిర్వహణ వ్యయం పెరగడం వల్ల వాటి లాభాలు తగ్గుతాయి, తద్వారా షేర్ల ధరలు పడిపోతాయి. అయితే, గతంలో సంభవించిన యుద్ధాలు, మహమ్మారుల నుంచి మార్కెట్లు పుంజుకున్న చరిత్ర ఉంది. అందుకే ఇన్వెస్టర్లు ఆందోళనతో పెట్టుబడులను ఉపసంహరించుకోకుండా ఓపిక పట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. హర్మూజ్ జలసంధి తెరుచుకోవడంపైనే ప్రపంచ ఆర్థిక భవిష్యత్తు ఆధారపడి ఉంది. యుద్ధం త్వరగా ముగిస్తే ధరలు 65 డాలర్లకు దిగిరావచ్చు, లేదంటే 150 డాలర్లకు చేరినా ఆశ్చర్యం లేదు. అంతర్జాతీయ సమాజం సమష్టిగా స్పందించి ఈ ఉద్రిక్తతలను తగ్గించకపోతే, ప్రపంచం మరో భారీ ఆర్థిక మాంద్యంలోకి జారుకునే ప్రమాదం ఉంది. చమురు అవసరాల కోసం గల్ఫ్ దేశాలపై ఎక్కువగా ఆధారపడే భారత్, చైనా వంటి దేశాలకు ఈ పరిస్థితి కత్తిమీద సాములా మారింది. అయితే, భారత ప్రభుత్వం దౌత్యనీతిని ప్రదర్శించి ఇరాన్ పాలకులతో జరిపిన చర్చలు కొంత ఫలితాన్నిచ్చాయి. భారత్‌ను మిత్రదేశంగా పరిగణిస్తూ హర్మూజ్ గుండా భారత నౌకలను అనుమతించడం కొంత ఊరటనిచ్చే అంశం. అయినప్పటికీ, భవిష్యత్తులో యుద్ధ తీవ్రత పెరిగితే ఈ వెసులుబాటు ఎంతవరకు కొనసాగుతుందన్నది సందేహమే. చమురు సంక్షోభం కేవలం పెట్రోల్, డీజిల్‌కే పరిమితం కాలేదు. గ్యాస్ కొరత, ఎరువుల ధరల పెరుగుదల భారత పరిశ్రమలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా దేశంలో వంటగ్యాస్ కొరత కనిపిస్తుండటం సామాన్య ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. గ్యాస్ ఏజెన్సీల ముందు కనిపిస్తున్న బారులు దేనికి సంకేతం? బ్లాక్ మార్కెట్ ముఠాలు ఈ అస్తవ్యస్త పరిస్థితిని సొమ్ము చేసుకుంటున్నట్లు స్పష్టమవుతోంది. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇంకా చక్కబడలేదు. రష్యా, వెనెజువెలా వైపు భారత్ చూపు.. ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి భారత్ ఇప్పుడు రష్యా, వెనెజువెలాల వైపు మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి చమురు దిగుమతులపై అమెరికా తన అభ్యంతరాలను పక్కనబెట్టడం గమనార్హం. వెనెజువెలాలో చమురు నిల్వలు పుష్కలంగా ఉన్నా, అక్కడ నెలకొన్న రాజకీయ అస్థిరత, చమురు శుద్ధిలో ఉన్న సాంకేతిక ఇబ్బందులు భారత్‌కు సవాల్‌గా మారాయి. ఈ గందరగోళానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొండివైఖరే ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. యుద్ధం వల్ల తలెత్తే పరిణామాలను అంచనా వేయకుండా, ఆధిపత్య పోరులో భాగంగా దాడులకు దిగడం అమెరికా స్వయంకృతాపరాధమే. ఇరాన్‌లో మార్పు కోసం అమెరికా వేసిన ఎత్తుగడలు ఫలించకపోగా, యుద్ధం మరింత కాలం కొనసాగేలా కనిపిస్తోంది. అంతర్జాతీయ శక్తి సంస్థ (ఐఇఎ) అత్యవసర నిల్వల నుంచి చమురును విడుదల చేసినప్పటికీ ధరలు 100 డాలర్ల మార్కును దాటాయి. యుద్ధం ముగిసి, సరఫరా వ్యవస్థలు పునరుద్ధరించబడే వరకు ప్రపంచానికి ఇంధన గండం పొంచే ఉంటుంది. అగ్రరాజ్యాలు తమ పంతాలను వీడి శాంతి మార్గంలో పయనించకుంటే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోలుకోలేని దెబ్బ తినడం



# రాజకీయ అనుభవశాలి కృపలానీ



ఆచార్య జె. బి. కృపలానీ (1888–1982) సుప్రసిద్ధ భారతీయ రాజకీయ నాయకుడు, గాంధేయవాది, సోషలిస్టు, పర్యావరణవేత్త , స్వాతంత్ర్య సమరయోధుడు, చరిత్రకారుడు, పండితుడు, ఉపాధ్యాయుడు, రచయిత, మహాత్మా గాంధీ తొలి సహచరులు. గాంధీకి అత్యంత సన్నిహితులలో ఒకనిగా పేరు గాంచారు. 1947 భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షునిగా ఉన్నారు. 1951, 1957, 1963, 1967 లో లోక్‌సభ సభ్యులుగా ఎన్నికయ్యారు. కృపలానీ ఆపద్ధర్మ భారత ప్రభుత్వము (1946–1947) లోనూ, భారత రాజ్యాంగ సభలోనూ పనిచేశారు. ఆచార్య కృపాలనీ నాటి సింధు (నేటి పాకిస్తాన్) ప్రాంతంలోని హైదరాబాదులో 1888లో జన్మించారు. అతని పూర్వీకులు గుజరాతీ, సింధీ సంతతులకు చెందినవారు. కరాచి డి.జె. సైన్సు కళాశాలలో, ఆయన రాజకీయాలలో చురుగ్గా పాల్గొంటున్నందుకు కళాశాల నుంచి బహిష్కరించారు. కృపలానీ పూణేలోని ఫెర్గూసన్ కాలేజీ నుండి చరిత్ర, ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ చేసి 1912 లో బోధన ప్రారంభించారు.గాంధీ దక్షిణ ఆఫ్రికా నుండి వచ్చిన తరువాత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయు లుగా ఉన్న సమయం లోనే ఆయనకు మొదటి సారి గాంధీని కలిశారు. గాంధీని కలిసిన తరువాత కృపాలని కాంగ్రెస్ పార్టీలో చేరారు. గుజరాత్, మహారాష్ట్ర, బీహార్లలో గాంధీ ఆశ్రమాలలో పని చేశారు.కృపలానీ 1920వ దశకపు తొలి నాళ్ళలో సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. గుజరాత్, మహా రాష్ట్ర లోని గాంధీ ఆశ్రమాలలో సంఘ సంస్కరణ , విద్యా సంబంధ విషయాలపై కృషి చేశారు. ఆ తరువాత ఉత్తర భారత దేశంలోని బీహార్ , సంయుక్త రాష్ట్రాలలో అదే తరహా ఆశ్రమాలు స్థాపించి బోధించడానికి వెళ్ళారు. పౌర నిరసనోద్యమం లోనూ , ఇతర అనేక చిన్న సందర్భాలలోనూ బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలను నిర్వహించిన, ఉద్రేకపూరిత సాహిత్యాన్ని ప్రచురించిన అనేక సందర్భాలలో కృపలానీ జైలుకు వెళ్ళారు. 1922 నుండి 1927 వరకు గాంధీ స్థాపించిన అహ్మదాబాద్‌లోని గుజరాత్ విద్యాపీఠ్ ప్రిన్సిపాల్‌గా పని చేశారు. ఆచార్య అనే బిరుదును పొందారు.కృపలానీ అఖిల భారత కాంగ్రెసు కమిటీలో చేరి 1928–29లో దాని ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఒక దశాబ్దము పైగా కాంగ్రెస్ పార్టీ అత్యున్నత స్థాయి కార్య కలాపాలలో చురుగ్గా పాల్గొన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమ నిర్వహణలో ప్రధానపాత్ర పోషించారు. 1934–1935 మధ్య కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కూడా పని చేశారు. తరువాత 1946 లో పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సైద్ధాంతికంగా వల్లభ్ భాయి పటేల్‌తోనూ, జవహర్ లాల్ నెహ్రూ తోనూ విరుద్ధముగా ఉన్నప్పటికీ, కృపలానీ 1947లో భారత స్వాతంత్ర్యానికి అటునిటు క్లిష్టమైన సంవత్సరాలలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1948 జనవరిలో గాంధీ హత్య తర్వాత, అన్ని ప్రభుత్వ నిర్ణయాలలో పార్టీ యొక్క అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకోవాలన్న కృపలానీ కోరికను నెహ్రూ తోసిరాజన్నారు. నెహ్రూ, పటేల్ మద్దతును కూడగట్టుకొని, "పార్టీకి విస్తృతమైన మార్గ దర్శకాలు, మూల సూత్రాలను నిర్దేశించే అధికారము కలిగి ఉన్నా, ప్రభుత్వ దైనందిన వ్యవహారాలలో కలుగ జేసుకొనే అధికారాన్ని పార్టీకి ఇవ్వలేమని" కృపలానీకి సమాధాన మిచ్చారు. సదరు పూర్వ ప్రమాణమే ఆ తర్వాత దశాబ్దాలలో ప్రభుత్వము , పాలక పార్టీ యొక్క సంబంధానికి కేంద్ర హేతువు అయ్యింది. గాంధీ ఆశయమైన గ్రామ స్వరాజ్యానికి తిలోదకాలు ఇచ్చారన్న ఆరోపణతో కాంగ్రెస్ పార్టీని విడిచి, కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ యొక్క సంస్థాపకుల్లో ఒకరైనారు. ఆ పార్టీ ఆ తరువాత సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో విలీనమై ప్రజా సోషలిస్టు పార్టీగా అవతరించింది. కృపలానీ తన రాజకీయ శేష జీవిత మంతా ప్రతిపక్షము. లోనే గడిపారు. 1938 నుండి ఆయన భార్య సుచేతా కృపలానీ, కాంగ్రేసు పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి కేంద్ర మంత్రివర్గములో అనేక మార్లు మంత్రి పదవులతో సహా అనేక ఉన్నత పదవులు పొందారు. ఆమె దేశము లోనే మొట్టమొదటి మహిళా ముఖ్యమంత్రిగా ఉత్తర ప్రదేశ్ లో ప్రమాణ స్వీకారం చేశారు. కృపలానీ 1963 ఆగస్టులో భారత – చైనా యుద్ధం ముగియగానే నెహ్రూ ప్రభుత్వముపై లోక్ సభలో మొట్ట మొదటి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సమాజిక , పర్యావరణ విషయాలపై పనిచేస్తూ కృపలానీ జీవితాంతము నెహ్రూ, ఇందిరల పాలనా, విధానాల విమర్శకునిగా మిగిలి పోయారు. క్రియాశీలక ఎన్నికల రాజకీయాల్లో కొనసాగుతూనే, కృపలానీ క్రమేణ రాజకీయ నాయకుడిగా కంటే కమ్యూనిస్టుల ఆధ్యాత్మిక గురువుగా పరిణతి చెందారు. ముఖ్యంగా వినోబా భావేతో పాటు కృపలానీని అంతరించి పోతున్న గాంధేయవాదుల వర్గానికి నాయకులుగా భావిస్తారు. 1970 లలో వినోభా భావేతో పాటు ఈయన అనేక పరిరక్షణ , సంరక్షణా కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పనిచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఆయన కూతురు ఇందిరా గాంధీ పాలనలను విమర్శించారు. ఆయా పాలనకు గ్రామీణ గణతంత్రాల, గాంధేయ ఆదర్శానికి విరుద్ధంగా ఉందని భావించారు. 1972–73లో, కృపలానీ, జయ ప్రకాశ్ నారాయణ్‌లు ఇందిరా గాంధీ పాలన నియంతృత్వంగా, ప్రజాస్వామ్య వ్యతిరేకంగా ఉందని భావించి, ప్రధాని ఇందిర పాలనపై నిరసన ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ యంత్రాగాన్ని ఉపయోగించు కుందన్న అభియోగము న్యాయ స్థానములో నిర్ధారణ కావడంతో, రాజకీయ ప్రతిపక్షాలు ఆమెకు వ్యతిరేకంగా మరింత ముందుకు సాగాయి. జయప్రకాష్ నారాయణ్‌తో పాటు, 1972–73లో ఇందిరా గాంధీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అహింసాత్మక నిరసన, శాసనోల్లంఘనను కోరుతూ కృపాలాని భారతదేశంలో పర్యటించారు. 1975లో అత్యయిక పరిస్థితిని విధించినప్పుడు పెద్ద ఎత్తున నిరసన రేపడానికి కారకులు అయినారనే నెపంతో, జూన్ 26, 1975 రాత్రి అరెస్టు చేయబడిన మొట్ట మొదటి ప్రతిపక్ష నాయకుల్లో 80 యేళ్ళు పైబడిన కృపలానీ ఒకరు. ఎమర్జెన్సీ అంతం కావడం, 1977 ఎన్నికల్లో జనతా పార్టీ గెలుపొంది స్వాతంత్ర్యానంతరం మొట్ట మొదటి సారిగా ఒక కాంగ్రెసేతర ప్రభుత్వం నెలకొల్పటం చూడటానికి కృపలానీ జీవించే ఉన్నారు. లోహియా గాంధేయ తత్వ శాస్త్రాలపై కొన్ని పుస్తకాలు కూడా రాశారు; "అహింసా విప్లవం", "గాంధేయ వే", "ది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్", "ది ఫేట్ఫుల్ ఇయర్స్", "ది పాలిటిక్స్ ఆఫ్ చక్ర", "ది ఫాదర్ ఆఫ్ ది కాంగ్రెస్", "గాంధేయ విమర్శ" ముఖ్యమైనవి. కృపలానీ 94 యేళ్ళ వయసులో 1982, మార్చి 19న మరణించారు.

# మాడభూషి జీవితం నేటి తరానికి ఆదర్శం



మాడభూషి అనంత శయనం అయ్యంగార్ ప్రముఖ న్యాయవాదిగా, సామాజిక కార్యకర్తగా, స్వాతంత్ర్య సమర యోధుడుగా, అత్యుత్తమ పార్లమెంటు సభ్యుడిగా, వక్తగా, విశిష్ట పండితుడిగా, లోకసభ స్పీకర్‌గా, పాత తరానికి చెందిన జాతీయ నాయకులలో విశిష్ట స్థానం దక్కించు కున్నారు. అయ్యంగార్ 1891 ఫిబ్రవరి 4న ఆంధ్రప్రదేశ్ లోని ఆధ్యాత్మిక పట్టణం తిరుపతి సమీపంలో తిరుచనూరులో జన్మించారు. తిరుపతిలోని దేవస్థానం ఉన్నత పాఠశాలలో ప్రారంభ విద్యను పూర్తి చేసి, ఉన్నత చదువుల కోసం మద్రాసుకు వెళ్లారు. మద్రాసులోని పచయ్యప్ప కళాశాల నుండి బిఎ పట్టా పొందిన తరువాత, 1913 లో మద్రాస్ లా కాలేజీ నుండి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 1912 లో గణిత విషయ ఉపాధ్యాయుడిగా నియుక్తులై, 1915లో న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. స్వల్ప వ్యవధిలో, ఒక ప్రొఫెషనల్ న్యాయవాదిగా, అసాధారణ సామర్థ్యంతో ఖ్యాతిని పొందారు. జీవనోపాధిని సంపాదించే సాధనంగా మాత్రమే న్యాయవాద వృత్తిని చూడక, భారత ప్రజల అవసరాలకు అనుగుణంగా దేశ న్యాయ వ్యవస్థను మెరుగు పరచడంలో ఆసక్తి చూపారు. అయ్యంగార్ చాలా చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య ఉద్యమంలోకి ప్రవేశించారు. తన సొంత రాష్ట్రంలోనే, బ్రిటిష్ వలస వాదానికి వ్యతిరేకంగా జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రముఖ వ్యక్తులలో ఒకరిగా ఎదిగారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంలో ఉండి, పోరాడటమే లక్ష్యంగా, 1934 లో కేంద్ర శాసనసభ ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించు కున్నప్పుడు, అయ్యంగార్ అధిక మెజారిటీతో సభకు ఎన్నికయ్యారు. వాస్తవాలు మరియు గణాంకాలతో అతని సహజమైన చర్చా నైపుణ్యాల ద్వారా, అయ్యంగార్ త్వరలోనే అసెంబ్లీలో తన వాదనా పటిమతో తనదైన ముద్ర వేశారు. మొదట వ్యక్తిగత సత్యాగ్రహ ప్రచారంలో తరువాత 1942 'క్విట్ ఇండియా ఉద్యమంలో' పాల్గొన్నందుకు 1940, 1944 మధ్య అయ్యంగార్ దాదాపు మూడు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారు. రాజకీయ స్వేచ్ఛ కోసం ఉద్యమంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, సమాజం లోని అణగారిన వర్గాల, సామాజిక విముక్తి దిశగా, నిర్దేశించిన వివిధ కార్యకలాపాలలో అయ్యంగార్ పాల్గొన్నారు. అంటరాని సామర్థ్యం వంటి సామాజిక చెడులతో పోరాడటానికి గాంధీజీ నిర్మాణాత్మక కార్యక్రమాల నుండి ప్రేరణ పొందిన అయ్యంగార్, హరిజనులకు ఆలయ ప్రవేశం, అంటరాని తనం నిర్మూలన కోసం ఉద్యమాలలో ముందంజలో ఉన్నారు. తరువాత, హరిజన్ సేవక్ సంఘ అధ్యక్షుడిగా తమ సామర్థ్యంలో, హరిజనుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టారు. ఆయన మొట్టమొదటి సారిగా చిత్తూరు మున్సిపల్ కౌన్సిల్ కు ఎన్నిక అయ్యారు. తరువాత, చిత్తూరు కో – ఆపరేటివ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం ఆంధ్ర ప్రావిన్షియల్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ఎంపిక అయినారు. 1946–47 మధ్య కాలంలో పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా కూడా పని చేశారు. రాజ్యాంగ అసెంబ్లీ సభ్యునిగా పని చేశారు. జి.వి.మవలంకర్‌ను రాజ్యాంగ అసెంబ్లీ (శాసనసభ) స్పీకర్‌గా ఎన్నుకున్న నేపథ్యంలో, అయ్యంగార్‌ను దాని డిప్యూటీ స్పీకర్‌గా ఎంపిక చేశారు. రాజ్యాంగ అసెంబ్లీ స్టీరింగ్ కమిటీలో కూడా పని చేశారు. 1950–52 మధ్య కాలంలో అయ్యంగార్ తాత్కాలిక పార్లమెంటు డిప్యూటీ స్పీకర్‌గా కొనసాగారు. 1950 లో తాత్కాలిక పార్లమెంట్ మొదటి అంచనా కమిటీకి ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. సమావేశాలను నైపుణ్యంగా నిర్వహించారు. అయ్యంగార్ గొప్ప, సమర్ధ వంతమైన పార్లమెంటు సభ్యుడని నిరూపించు కున్నారు. పార్లమెంటరీ నిబంధనలను నిలబెట్టడానికి కట్టుబడి ఉన్నారు. 1957 లో రెండవ లోక్‌సభ ఏర్పడినప్పుడు, అయ్యంగార్ ఐదేళ్లపాటు ఆయనను స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాయిదా తీర్మానాలు, బిల్లులు, తీర్మానాలు, స్టాండింగ్ కమిటీలు, కాలింగ్ అటెన్షన్ నోటీసులు మొదలైన వాటిపై అయ్యంగార్ పద్ధతి అనుసరణీయంగా మారింది. 1960 లో టోక్యోలో జరిగిన 49 వ ఇంటర్ పార్లమెంటరీ సమావేశానికి భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి నాయకుడిగా పనిచేసిన ఆయన, భారతదేశం లోని శాసనసభల ప్రిసైడింగ్ అధికారుల సమావేశాల నిర్వహణలో ఆసక్తి చూపారు. 1962 సార్వత్రిక ఎన్నికలలో అయ్యంగార్ మూడవ సారి లోక్‌సభకు ఎన్నికైనా, బీహార్ గవర్నర్‌గా పనిచేయడానికి వీలుగా ఆయన సభ్యత్వానికి రాజీనామా చేశారు. దాదాపు మూడు దశాబ్దాల విశిష్ట పార్లమెంటరీ జీవితంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. రాజకీయ జీవితాన్ని విడిచిపెట్టిన తరువాత, హరిజన్ సేవక్ సంఘ్, రామ్ విలాస్ సభ, చిత్తూరు డ్రామాటిక్ అసోసియేషన్స్, కాన్స్టిట్యూషన్ క్లబ్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ వరల్డ్ ఫెడరల్ గవర్నమెంట్ తదితర సామాజిక – సాంస్కృతిక, విద్యా సంస్థలతో సంబంధం కొనసాగించారు. పార్లమెంటరీ జీవితం తరువాత, తన జీవితాంతం అయ్యంగార్ ఫిలాసఫీ, సంస్కృత సాహిత్యం, భారతీయ సంస్కృతి అధ్యయనం ప్రచారం పట్ల ఆయన ఎంతో ఆసక్తి చూపారు. కొంతకాలం సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సభ్యుడిగా, రిషికుల్ విశ్వ విద్యాలయ ఛాన్సలర్‌గా పనిచేశారు. భారత పార్లమెంటుపై ఒక పుస్తకాన్ని కూడా రాశారు.మతాలు ప్రధానంగా మనిషికి, మనిషికి మధ్య ఉన్న తేడాలను తొలగించడానికి, మనిషిలో సోదర భావనను పెంపొందించ డానికి తద్వారా అతన్ని ఉద్ధరించడానికి సహాయపడతాయని నమ్మారు. అయ్యంగార్ ప్రకారం, ఉన్నత కులం లేదా తక్కువ కులం వంటివి ఏవీ లేవు, కానీ ఉన్నత చైతన్యం, తక్కువ చైతన్యం మాత్రమే ఉన్నాయి, ఈ రెండింటికి పుట్టుకతో సంబంధం లేదు. పుట్టుక ప్రాతిపదికన ఆరాధన హక్కును తిరస్కరించడం దైవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరం అని నమ్మారు. ఈ నమ్మకమే హిందూ దేవాలయాల లోకి ప్రవేశించాలన్న దళితుల వాదనకు మద్దతు ఇవ్వడానికి అతన్ని ప్రేరేపించింది. బీహార్ గవర్నర్‌గా పూర్తికాలం పనిచేసిన తరువాత, శేష జీవితం గడపడానికి తన స్వగ్రామమైన తిరుపతికి తిరిగి వచ్చి, అయ్యంగార్ 1978 మార్చి 19 న తన 87 వ ఏట చివరి శ్వాస తీసుకునే వరకు సేవలు అందించారు. నిబద్దత కలిగిన వ్యక్తిగా చరిత్రలో నిలిచారు.

# దొంగతనాలు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన

## ప్రజలను చైతన్యం చేసిన ఎస్సై జయన్న

మహబూబునగర్, మార్చి 18 (తీన్మార్ న్యూస్):



వనపర్తి జిల్లా పరిధిలోని ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ తో పాటు ప్రధాన చౌరస్తాలలో దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు ఆత్మకూరు ఎస్సై జయన్న సూచనలు సలహాలు ఇస్తూ చైతన్యం చేశారు. ఈ మధ్యకాలంలో బస్టాండ్ లో ప్రయాణికులు ప్రయాణిస్తున్న సందర్భంగా బస్సు ఎక్కేటప్పుడు బస్సు దిగేటప్పుడు దొంగలు దోపిడీలకు పాల్పడుతున్నారని ప్రయాణికులు ప్రతి ఒక్కరు ప్రయాణించే ముందు మీ విలువైన వస్తువులు సెల్ ఫోన్ తో పాటు ల్యాప్ ట్యాప్ లు ఇక్కడ వస్తువులు విలువైన ఆభరణాలు జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు. ఎవరి వస్తువులకు వారే బాధ్యత వహించాలని తొందరపడి బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతేకాక సైబర్ క్రైమ్ నేరాలకు ఈ మధ్యకాలంలో అమాయక ప్రజలు బలవుతున్నారని నమ్మించి మోసం చేస్తున్న సైబర్ క్రైమ్ నేరాల పట్ల కూడా జాగ్రత్త వహించాలని మీ యొక్క వివరాలను ఇతరులకు చెప్పకుండా ఉండాలని అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ నేరాల ద్వారా ప్రజలు నష్టపోతున్న వివరాలను వివరంగా క్లుప్తంగా ప్రజలకు ఎస్ఐ వివరించారు. ముఖ్యంగా ఈ వేసవి కాలంలో దొంగతనాల కాలం వచ్చింది కాబట్టి వేసవికాలంలో దొంగతనాలు దోపిడీలు జరిగే ప్రమాదం ఉందని అందుకోసం ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో ఎండ వేడిమికి తట్టుకోలేక ఇంట్లో నిద్రించకుండా ఆరుబయట నిద్రపోవడం వల్ల దొంగలు దొంగతనాలకు పాల్పడే ప్రమాదం ఉందని తమ తమ ఇళ్లకు తాళాలు వేసుకొని విలువైన వస్తువులు ధరించకుండా రాత్రి వేళలో నిద్రించాలని ప్రజలకు సూచించారు. పగలు రాత్రి తేడా లేకుండా దొంగలు ఎండాకాలంలో దొంగతనాలు చేసే అవకాశాలు ఎక్కువ ఉంటాయని ఈ ఎండాకాలంలో దొంగతనాలను నివారించడానికి గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన వివరించారు. ఆత్మకూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో ఆత్మకూరు మండల కేంద్రంలో పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా భద్రంగా ఉండాలని సూచించారు. అంతేకాక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని గ్రామాలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు శాంతి భద్రతలకు సహకరించాలని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం కాబట్టి గ్రామాలలో ప్రధాన రహదారులలో కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలని మీ గ్రామం మీ భవిష్యత్తు అనే నినాదంతో గ్రామాల అభివృద్ధితోపాటు శాంతిభద్రతల్లో విషయంలో గ్రామ ప్రజలు సురక్షితంగా జీవించడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని సూచించారు.

# ఈఏంఆర్ఎస్, గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్, నిర్లక్ష్యంగా వ్యవహరించిన హెచ్ఎం, వార్డెన్లకు నోటీస్**

మహబూబాబాద్ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్):



బుధవారం జిల్లా కలెక్టర్ కొత్తగూడ మండలం పోగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈఎంఆర్ఎస్ లోనీ తరగతి గదులు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టాక్ రూమ్, పరిసరాలను పరిశీలించారు. పిల్లలకు పక్కాగా డైట్ మెనూ ప్రకారం ఆహారం అందించాలని, పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులు గమనిస్తూ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బందికి తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ తగిన జాగ్రత్తలు పాటించే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) లో ప్రతి తరగతి గది, వసతి గృహంలోని రూములను, వంట సిద్ధం చేసే ప్రదేశం, డైనింగ్ హాల్, టాయిలెట్స్, డార్మెటరీలను తనిఖీ చేసి స్వయంగా విద్యార్థులతో మాట్లాడారు. పిల్లలకు పక్కాగా డైట్ మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్, స్నాక్స్ అందించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలను వాడాలని, పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా అవగాహన కల్పించాలని, ప్రతి విద్యా సంస్థలు, వసతి గృహాలలో పిల్లల ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేయాలని సూచించారు. తరగతి గదులు, డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మెనూ బోర్డును ఏర్పాటు చేయాలని, స్టాక్ రిజిస్టర్, అప్డేట్ చేసుకోవాలని, వంట నిమిత్తం ఎల్పిజి సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వసతి గృహం నిర్వహణలో అలసత్వం వహించిన ప్రిన్సిపల్ ఆదిలక్ష్మి, వార్డెన్ అనూష, లకు శోకాజు నోటీస్ జారీ చేయాల్సిందిగా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో పిల్లలకు అందించే విద్యా, బోధనలు ఆహార పదార్థాల పంపిణీలను నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఈఏంఆర్ఎస్ ప్రిన్సిపల్ గోవిందరావు, తహసిల్దార్ రాజు, ఎంపీడీవో మునవర్ బేగ్, తదితరులు ఉన్నారు.

# జునత్‌శీతీ: 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో

# పాల్గొన్న కౌన్సిలర్ పాడాల ఓం ప్రకాష్

**అంగన్వాడీ కేంద్రాల తనిఖీలు నిర్వహించిన ప్రకాష్**

ములుగు, మార్చి 18 (తీన్మార్ న్యూస్)



బుధవారం ములుగు జిల్లా ములుగు పట్టణ కేంద్రంలోని 19 వార్డు నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏర్పాటు చేసిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 19 వార్డు కౌన్సిలర్ మరియు బీసీ సెల్ మండల అధ్యక్షులు పాడాల ఓం ప్రకాష్ పారిశుధ్య పనులను ప్రారంభించి అలాగే అంగన్వాడీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాడాల ఓం ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్మాత్మకంగా ప్రతి గ్రామంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగింది అని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామంలో ప్రతి పనిని దగ్గరుండి మరి గ్రామ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేసి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ముఖ్యముగా గ్రామంలో తాగునీటి సమస్య, పారిశుధ్య సమస్యలను, అంగన్వాడీ సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నాం అని అన్నారు. అలాగే గ్రామంలో రోడ్డు, డ్రైనేజ్ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ – రియాన్ మీర్జా, కౌన్సిలర్లు గుంటోజు పావని – నిరంజన్, యాసం వసంత – రవి కుమార్, గుగ్గిళ్ళ దివ్య –సృజన్, కోగిల లక్ష్మి, ఆంగోత్ పద్మ – దేవ్ సింగ్, కేశెట్టి నవీన్, కుతుబొద్దీన్, సాంబయ్య, బైకాని సునీత –ఓదెలు, కొత్త సురేందర్, అంగన్వాడీ టీచర్ లక్ష్మీ, వార్డు పెద్దలు చిందం రాయమల్లు, లక్ష్మీ, గంద్రకోట కుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్యాస్ ఏజెన్సీలను ఆకస్మికంగా తనిఖీ అదనపు కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్):




బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని రైల్వే గేట్ ప్రాంతం హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ, మల్యాల లోని శ్రీధర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ లను ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాములోని నిలువ ఉన్న గ్యాస్ వివరాల రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్స్, ఆన్లైన్ లో వచ్చిన వారి జాబితా వివరాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో పకడ్బందీగా గ్యాస్ సరఫరా చేయాలని, డబుల్ సిలిండర్లు తీసుకున్న వారిని గుర్తించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సరఫరాను కొనసాగించాలని, విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యం జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీలలో పంపిణీ జరుగుతున్నటువంటి ప్రక్రియలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా సరఫరా చేస్తున్నటువంటి గ్యాస్ సిలిండర్ లను గుర్తించి కేసముద్రం మండలం ఉప్పరపల్లి లో డొమెస్టిక్ గ్యాస్, హెచ్పి, భారత్, ఇండియన్, తదితరులపై నాలుగు కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం డిమాండ్కు అనుగుణంగా జిల్లాలో గ్యాస్ నిల్వలు ఉన్నాయని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. అనవసరంగా ముందస్తు గ్యాస్ బుకింగ్ లు చేయరాదని, గవర్నమెంట్ సూచించిన ప్రకారం 25 రోజుల తర్వాతనే గృహ అవసరాల నిమిత్తం గ్యాస్ బుక్ చేసుకోవాలని తెలిపారు. గ్యాస్ కొరత ఉందని తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కోరారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి రమేష్ నాయక్, స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలి

**పాడిపంటలతో కళాకలడాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

పరాభవ నూతన సంవత్సరంలో జిల్లాలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు వృద్ధి చెంది రైతుల కళ్ళలో ఆనంద భాష్పాలు వెల్లివిరవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలుపుతూ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలకు ఉగాది పండుగ ఎంతో గొప్పదైన పండుగని పండుగ సందర్భంగా షడ్రుచులు స్వీకరించడం, దైవంతో భక్తి చాటడం చెప్పుకోదగ్గ విశేషమని అన్నారు. ప్రతి ఒక్కరి భవిష్యత్తులో వివరించే పంచాంగం ఇదే రోజు విలువరించడం ఈ పండుగ ప్రత్యేకత అని ఆయన కొనియాడారు. కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాలలో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని ఆయన పేర్కొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



గోవిందరావుపేట, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

ములుగు జిల్లా గోవిందరావుపేట మండల వాస్తవ్యులు అజీజ్ పాషా అన్నగారు సాదిక్ పాషా అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గోవిందరావుపేట స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్, అజ్మీరా సురేష్ నాయక్, భూక్య మోహన్ నాయక్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానం పెనుభూతం అక్కను కడతేర్చిన తమ్ముడు

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా బాటసింగారంలో దారుణం జరిగింది. అక్క చెడు తిరుగుళు తిరుగుతుందనే అనుమానంతో తమ్ముడు అక్కని చంపి ముక్కలు చేసి చెరువులో పడవేసిన ఘటన బయటపడింది. కొన్నాళ్ల క్రితం బావ చనిపోయిన తర్వాత అక్క ప్రవర్తన సరిగా లేదనే కోపంతో తమ్ముడు పృ రామ్ ఆమెను రెండు భాగాలుగా చేసి మజీత్ పూర్ చెరువులో పడేసాడు. గత నెల 28 నాడు బాటసింగారం కిరణం షాపు నుండి తప్పిపోయిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో హత్య వ్యవహారం బయటపడింది.

## ఉద్యాన పంటల సాగుపై అవగాహన సదస్సు



మొగుళ్లపల్లి, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

బుధవారం మొగుళ్లపల్లి మండలం ఇసిపేట గ్రామంలో ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఏ. సునిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉద్యాన పంటల సాగుపై అవగాహన మరియు శిక్షణ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు ఉద్యాన పంటల ప్రాముఖ్యత, తక్కువ నీటితో అధిక ఆదాయం పొందే విధానాలు, పంటల విభిన్నీకరణ అవసరం గురించి వివరించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ మరియు కూరగాయల పంటల సాగు విధానాలు, సరైన సమయంలో నాటే సమయం, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి సమర్థ నిర్వహణపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అలాగే ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులకు లభించే ప్రయోజనాలు, స్థిరమైన మార్కెట్, అధిక దిగుబడి, దీర్ఘకాల ఆదాయం వంటి అంశాలను వివరించారు. ఉద్యాన శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయాలు, మినీ కిట్‌లు మరియు ప్లాంటేషన్ కార్యక్రమాలపై రైతులకు వివరించి, ఉద్యాన పంటల సాగు వైపు రైతులు మొగ్గు చూపితే అధిక లాభాలు సాధించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా యాప్ వినియోగంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని, అలాగే ప్రకృతి వ్యవసాయంలో చేపట్టాల్సిన విధానాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమం అనంతరం జైన్ ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధి శ్యాంసుందర్ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ నిర్వహణలో పాటించాల్సిన పద్ధతులు, నిర్వహణ జాగ్రత్తలు మరియు సమర్థవంతమైన వినియోగంపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇసిపేట మరియు చింతలపల్లి గ్రామాల సర్పంచులు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు వాసు, ప్రీతం, అజయ్, రమేష్, జైన్, ఫినోలెక్స్ కంపెనీ ప్రతినిధులు శ్యామ్ కుమార్, రజనీకాంత్, రైతులు పొన్నాల జనార్ధన్, పోలినేని రాజేశ్వరరావు, మోహన్ రెడ్డి, మహేందర్, సంబంధిత శాఖ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వినియోగదారులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

వినియోగదారులు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సురక్షితమైన ఉత్పత్తులు నమ్మకమైన వినియోగదారులు అనే నినాదంతో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐడిఓసి కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొనుగోలు సమయంలో బిల్లులు తప్పనిసరిగా తీసుకుని భద్రపరచాలని తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత వినియోగదారుల ఫోరంను సంప్రదించి న్యాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఎల్డియం తిరుపతి, వ్యవసాయ అధికారి బాబూరావు, ఫుడ్ ఇన్స్ పెక్టర్ వరుణ్ రెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ పావని వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, ఫిర్యాదు నమోదు విధానం వంటి అంశాలపై వివరించారు.

## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే-163జి పనులు భూమి కోల్పోయిన రైతులతో ఆర్బిట్రేషన్

వరంగల్ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్):




జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే--163జి అభివృద్ధి పనుల నేపథ్యంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులపై అధికారులు ఆర్బిట్రేషన్ నిర్వహించారు. గీసుకొండ మండలం ఉకల్, నెక్కొండ మండలం వెంకటాపురం, అలంకానిపేట, నెక్కొండ, పత్తిపాక, పర్వతగిరి మండలం ఏనుగల్, సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామాలకు చెందిన రైతులతో ఈ సమావేశం జరిగింది. భూసేకరణకు సంబంధించిన పరిహారం, ఇతర సమస్యలపై రైతుల అభ్యంతరాలను అధికారులు స్వీకరించి, వాటి పరిష్కారంపై చర్చించారు. రైతుల సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. సంధ్యారాణి, ఆర్డీవోలు, వరంగల్ నర్సంపేట సుమ ఉమారాణిలు, సంబంధిత మండలాల తాసిల్దారులు రైతులు పాల్గొన్నారు.

# తీన్మార్ దినపత్రిక చీఫ్ ఎడిటర్ కి ఘన సన్మానం

## కొత్తపల్లి గ్రామ అభివృద్ధిలో పత్రిక పాత్ర అభినందనీయం

సర్పంచ్ జవ్వాజి రమేష్

కొత్తపెల్లి గోరి, మార్చి 18 (తీన్మార్ న్యూస్): సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరిస్తూ, ప్రజల పక్షాన నిలబడుతున్న "తీన్మార్ దినపత్రిక" సేవలు ప్రశంసనీయమని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ జవ్వాజి రమేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం కొత్తపల్లి నూతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ప్రత్యేక ఆహ్వానితునిగా విచ్చేసిన తీన్మార్ దినపత్రిక చీఫ్ ఎడిటర్ రెడ్డి శేఖర్ ని సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా.. గ్రామంలోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తూ.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో తీన్మార్ పత్రిక ఒక వారధిలా పనిచేస్తోందని కొనియాడారు. సామాజిక బాధ్యతతో సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై నిర్భయంగా వార్తలు రాస్తూ, పత్రికా విలువలను కాపాడుతున్న తీన్మార్ ఎడిటర్ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమ కొత్తపల్లి గ్రామ సమస్యల పైన, ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల పైన ప్రత్యేక కథనాలు అందిస్తున్నందుకు పత్రికా యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రతినిధులు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొని తీన్మార్ న్యూస్ చీఫ్ ఎడిటర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





**మంత్రి కొండా సురేఖ**

**ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**

వరంగల్ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వరంగల్ ఎల్‌బి నగర్‌లోని ఏ1 ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన దావతే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖోస్రో పాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఉపవాస దీక్ష విరమణ సందర్భంగా పండ్లు అందజేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రంజాన్ పర్వదినం ప్రేమ, కరుణ, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మైనారిటీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ ప్రతి వర్గానికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి కొనియాడారు. ముఖ్యంగా మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఇఫ్తార్ విందు వంటి కార్యక్రమాలు పరస్పర సౌహార్దాన్ని పెంపొందిస్తూ సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని మంత్రి తెలిపారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసి పండుగలను జరుపుకోవడం భారతీయ సంస్కృతికి ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈద్ పర్వదినం అందరికీ శాంతి, సౌభాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందుకు కేటాయించిన నిధులను స్థానిక ఇమాములు, మౌజంలకు అందజేసి, అదేవిధంగా, తన స్వంత ఖర్చులతో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాజీ ఎంఎల్సీ శ్రీ కొండా మురళీధర్ రావు సోదరభావాన్ని చాటుకున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఈద్గాహ్‌ల అభివృద్ధికి రూ. 3 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల మంత్రి కొండా సురేఖకు స్థానిక కార్పొరేటర్ ఫుర్ఖాన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖోస్రో పాషా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ఆర్డీవో సుమ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, డీపీఆర్వో ఆయుబ్ అలీ, తహసీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, ముస్లిం మత పెద్దలు, మహిళలు మరియు పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధికి వేగం పెంచాలి

**కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



హనుమకొండ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్):




హనుమకొండ జిల్లా పారిశ్రామిక ప్రగతిపై జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం కలెక్టరేట్‌లో పరిశ్రమలు మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల కింద వచ్చిన దరఖాస్తులు, పారిశ్రామిక అనుమతుల పురోగతిపై జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ కలెక్టర్‌కు వివరించారు. పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ పథకాలు, అలాగే డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ పోర్టల్‌కు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకర్లు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు ఆలస్యం లేకుండా మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ పోర్టల్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని, యువతలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ పోస్టర్లను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ సునీత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ మూర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

## వినియోగదారులు హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి**



హనుమకొండ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

వినియోగదారులు తమ హక్కులపై అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జిల్లా సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వినియోగదారులను చైతన్య పరచడం ద్వారా నాణ్యత ప్రమాణాలు కలిగిన వస్తు ఉత్పత్తుల వినియోగం జరుగుతుందని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు లేని వస్తు ఉత్పత్తులను కొనుగోలు చేయొద్దని సూచించారు. అసత్య ప్రకటనలు, ఆన్లైన్ మోసాలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్లైన్ షాపింగ్, డిజిటల్ చెల్లింపులు, ఈ-కామర్స్ సేవల పై వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వినియోగదారులు వస్తు ఉత్పత్తులు కొనుగోలు చేసేప్పుడు విధిగా బిల్లు తీసుకోవాలన్నారు. ఉత్పత్తి వివరాలు పరిశీలించడం, నాణ్యత ప్రమాణాలు చూసుకోవడం, ఫిర్యాదు చేయడానికి సంకోచించకపోవడం జాగ్రత్తలు వహించడం ద్వారా మోసాల నుండి రక్షించుకోవచ్చునని అన్నారు. ప్రజల్లో చైతన్యం రావడం ద్వారానే వినియోగదారులు నాణ్యమైన వస్తువులు తీసుకోవచ్చున్నారు. విద్యారంగ సంస్థలతోపాటు గ్రామీణ స్థాయిలో మహిళా సమైక్య సంఘాలు వినియోగదారులను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి వాజిద్ అలీ, జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ ప్రతాప్ సింగ్ ఠాగూర్, వరంగల్ కన్స్యూమర్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ రావుల జగదీష్ ప్రసాద్, అనుమాండ్ల విద్యాసాగర్. ఓరుగల్లు కన్స్యూమర్ ఫోరం అధ్యక్షులు యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు

**భక్తులకు సకల ఏర్పాట్లు**
**వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేయాలి**
**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జనగామ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

పాలకుర్తి మండలం వల్మిడి గ్రామం లోని శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో ఈ నెల 23 నుండి ప్రారంభం కానున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పైన బుధవారం, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా డీసీపీ రాజ మహేంద్ర నాయక్,సంబంధిత అధికారులతో మినీ కాన్ఫెరెన్స్ హల్ లో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వారి బ్రహ్మోత్సవాల కోసం వివిధ శాఖల అధికారులు సమన్వయముగా పని చేయాలనీ ఆయా శాఖల అధికారులు వారి పరిధిలో గల ఏర్పాట్లన్ని పక్కాగా చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం గా సీటింగ్ ఏర్పాట్లు ఉండాలని, విద్యుత్ సరఫరాలో ఆటంకం ఉండకూడదని, ట్రాఫిక్,



క్యూ లైన్, పార్కింగ్ తదితర అంశాల్లో భక్తుల కి ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్వామి వారి దర్శనం సులభంగా దర్శనం చేసుకొని వెళ్లేలా పోలీస్ బందో బస్తు ఉండాలని, త్రాగు నీటి కోసం మంచి నీళ్ల ట్యాంకర్ లని, మెడికల్ క్యాంపు ని ఏర్పాటు చేయాలనీ, అంబులెన్స్ అందుబాటులో ఉండాలని, భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా సరిపడా బస్సులను ఆర్టీసీ వారు అందుబాటులో పెట్టాలని,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు అవసరమైన చోట రోడ్ మరమ్మత్తులు చేయాలనీ, వాలంటీర్ లను పంపించాలని, ఫైర్ వెహికిల్ కూడా అందుబాటులో పెట్టాలని, శానిటేషన్ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టాలని, ఫుడ్ సేఫ్టీ అధికారులు, భోజనాలను చెక్ చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీ వో వెంకన్న, ఏసీపీ నర్సయ్య, ఆలయ ఈఓ, పాలకుర్తి తహసీల్దార్, విద్యుత్, వైద్య, పంచాయతీ రాజ్, పోలీస్, ఆర్టీసీ, ఫైర్, పంచాయతీ రాజ్ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి

జయశంక్ భూపాలపల్లి జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, సాగు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ చెక్‌పోస్టుల వద్ద నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన ఆధునిక యంత్రాల ఏర్పాటుపై సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టిన చర్యలు, తనిఖీలు, నమోదు చేసిన కేసుల వివరాలతో కూడిన సమగ్ర నివేదికలను ప్రతి నెల సమర్పించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు మారుమూల ప్రాంతాల్లో నిశితంగా పరిశీలనలు జరిపి గంజాయి సాగు ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ప్రతి బుధవారం మాదకద్రవ్యాలపై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల పరిధిలో 100 మీటర్ల లోపల పాన్ షాపులు, దుకాణాల్లో సిగరెట్లు లేదా మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.బిజిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ రవాణా శాఖ తనిఖీలను ముమ్మరం




చేయాలని, తనిఖీల వివరాలు మరియు నమోదు చేసిన కేసుల వివరాలను సమయానుకూలంగా అందించాలని కోరారు. వైద్య శాఖ పరిధిలో నిర్వహిస్తున్న డి-అడిక్షన్ కేంద్రాల్లో నమోదైన కేసుల వివరాలను తెలియజేయాలని సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లా కావడంతో మాదకద్రవ్యాల రవాణా అధికంగా ఉండే అవకాశముందని, గత నెలలో సుమారు 6000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాలనీల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ నార్కోటిక్ డాగ్స్ సహాయంతో రాష్ట్రంలోనే తొలిసారిగా కేసులు నమోదు చేసినట్లు వివరించారు. కళాశాలల్లో మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, అధికంగా బానిసలైన వారిని డి-అడిక్షన్ కేంద్రాలకు తరలిస్తున్నామని ఎస్పీ తెలిపారు. సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారం రాథోడ్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని, పోలీస్, అటవీ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దుబాయ్‌లో భయానక అనుభవాలను పంచుకున్న సానియా మీర్జా

**హైదరాబాద్ :** మిడిల్ ఈస్ట్ దేశాలలో ముదురుతున్న యుద్ధ మేఘాలు అక్కడ నివసిస్తున్న భారతీయులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో టెన్నిస్ స్టార్ సానియా మీర్జా తన కుమారుడు ఇజ్ హాన్ తో కలిసి క్షేమంగా దుబాయ్ నుండి భారత్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె పంచుకున్న అనుభవాలు అక్కడి భయానక స్థితికి అద్దం పడుతున్నాయి.దుబాయ్‌లో తాను ఎదుర్కొన్న గడ్డు పరిస్థితులను వివరిస్తూ సానియా మీర్జా కాస్త ఉద్వేగానికి లోనయింది. తమ ఇంటిపై నుండే యుద్ధ విమానాలు వెళ్లడం, అవి ఒకదానికొకటి అడ్డుకోవడం చూసినప్పుడు ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నామని ఆమె తెలిపింది. "మా ఇంటికి కేవలం 400 నుండి 500 మీటర్ల దూరంలోనే విమాన శకలాలు పడ్డాయి. ఆ శబ్దాలకు, దృశ్యాలకు ఇంట్లోనే ఉండి వణికిపోయాం" అని సానియా పేర్కొంది. ప్రస్తుతం కొడుకుతో కలిసి హైదరాబాద్ కు వచ్చిన ఆమె, రంజాన్ పండుగ ముగిసిన తర్వాత పరిస్థితులు చక్కబడితేనే తిరిగి దుబాయ్ వెళ్లాలని భావిస్తోంది.





**ఇరాన్ బంకర్లపై కాల్పులు**

పశ్చిమాసియాలో భీకర యుద్ధం కొనసాగుతుంది. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్మూజ్ జల సంధిని నియంత్రిస్తున్న ఇరాన్ అడ్డుకునే ప్రయత్నాలను అమెరికా సైన్యం ముమ్మరం చేసింది. ఈ క్రమంలో బుధవారం హార్మూజ్ సమీపంలోని ఇరాన్ క్షిపణి స్థావరాలపై బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకుపడింది. దాదాపు 2,268 కిలోల బాంబులతో దాడిచేసినట్టు అమెరికా సైన్యానికి చెందిన సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. దీనికి సమీపంలోని భూగర్భ మిస్సైల్ సిటీ ఖేమ్‌పై సైతం దాడిచేసినట్టు తెలిపింది.'హార్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ యాంటీ- నౌక విధ్వంసక క్షిపణి స్థావరాలు అంతర్జాతీయ సముద్ర రవాణాకు ప్రమాదకరంగా మారాయి. అందుకే ఈ స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాం.. లోతుగా చొచ్చుకుపోయే 5 వేల పౌండ్ల బరువు (దాదాపు 2,268 కిలోలు) ఉన్న శక్తిమంతమైన బంకర్ బస్టర్ బాంబులతో దాడులు నిర్వహించాం" అని అమెరికా సెంట్రల్ కమాండ్ ఎక్స్ (ట్విట్టర్)లో వెల్లడించింది. అమెరికా-ఇజ్రాయెల్‌లు సంయుక్త ఆపరేషన్‌తో ఇరాన్‌పై ఫిబ్రవరి 28న దాడులు చేయడంతో యుద్ధం మొదలైంది. దీంతో ఐదో వంతు ప్రపంచ చమురు రవాణాకు ముఖ్యమైన హార్మూజ్‌లో నౌకలను ఇరాన్ అడ్డుకోవడంతో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు భగ్గుమంటున్నాయి.ఇదిలా ఉండగా, హార్మూజ్ రక్షణకు తమతో చేతులు కలపాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అభ్యర్థనను నాటో సహా మిత్రదేశాలు తిరస్కరించాయి. ప్రపంచం కోసమే తాను యుద్ధం చేస్తున్నానని ట్రంప్ చెబుతున్న మాటలను ఎవరూ విశ్వసించడం లేదు. ఆయన చర్యలను ఎవరూ సమర్థించడం లేదు."మేము నాటోకు ఎంతో సహాయం చేసినప్పటికీ అమెరికాకు మద్దతు లభించడం లేదు" అని ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా అడ్డుకోవడం మిత్రదేశాల ప్రయోజనాలకే శ్రేయస్కరమని ఆయన పేర్కొన్నారు. అణ్వాయుధాలను అభివృద్ధి చేసే ఉద్దేశం తమకు లేదని, కేవలం విద్యుదుత్పత్తి వంటి శాంతియుత ప్రయోజనాల కోసమే తమ అణు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఇరాన్ గట్టిగా చెబుతోంది. తమ యుద్ధ నౌకలను హార్మూజ్‌కు పంపడానికి మిత్రదేశాలు నిరాకరించిన కొద్ది గంటల్లోనే అమెరికా బంకర్ బస్టర్ బాంబులతో దాడులు చేపట్టింది.హార్మూజ్‌లో చమురు రవాణాకు ఆటంకం ఏర్పడకూడదనుకుంటే ఇరాన్ మిస్సైల్ నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేయాల్సిన అవసరం ఉందని అమెరికా భావిస్తోంది. తద్వారా ఈ మార్గంలో వెళ్లే నౌకలపై ఇరాన్ దాడులను అడ్డుకుంటామని తాజా చర్యతో అమెరికా సంకేతాలిచ్చినట్లయ్యింది. అయితే, గతేడాది జూన్‌లో 12 రోజుల పాటు ఇరాన్‌తో ఇజ్రాయెల్- అమెరికా జరిపిన యుద్ధంలోనూ బంకర్ బస్టర్ బాంబులను వినియోగించారు. 2022 నివేదికల ప్రకారం ఈ ఒక్కో బాంబు తయారీకి 2.88 లక్షల డాలర్లు అంటే మన కరెన్సీలో రూ.2.6 కోట్లు ఖర్చువుతుంది.

## రైతు మహోత్సవంలో రైతులు ఉత్సాహంగా పాల్గొనాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ జిల్లా, మార్చి 18 (తీన్మార్ న్యూస్):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మహోత్సవం 2026 లో జిల్లా రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రైతులను కోరారు. బుధవారం వ్యవసాయ , ఉద్యానవన, ఆయిల్ ఫెడ్, అనుబంధ శాఖల అధికారులు, =జ డిపో అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమానికి సంబంధించి రైతులకు ఎటువంటి సమస్య రాకుండా, ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తెలంగాణలో అతిపెద్ద పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రైతు భరోసా నిధుల విడుదల వంటి కార్యక్రమాలతో పాటు వివిధ వ్యవసాయ ఉత్పత్తులకు , యంత్ర పరికరాలకు సంబంధించిన ఎగ్జిబిషన్లు, స్టాళ్లు ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్నారని నేరుగా శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయి కాబట్టి రేపటినుండి మొదలుకొని 22.03.26 నాలుగు రోజులపాటు వివిధ కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. రైతులు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, మార్కెటింగ్, ఉద్యనవన తదితర శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు

## రహదారిని కబ్జా చేసారు రోడ్డెక్కిన శంషీగూడ స్థానికులు

**కూకట్ పల్లి :** ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని శాంషీ గూడ చెందిన ప్రజలు ఆందోళన చేపట్టారు. ప్రగతి నగర్ లోని ప్రణీత్ ఆంటీలియా తరహాలో శంషీగూడలో శిల్పా బృందావనం, సాయి హిల్స్ వాసులు కూడా రహదారిని కబ్జా చేసి గేట్లను ఏర్పాటు చేసి ఎవరిని రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం ప్రజలు రోడ్డెక్కారు. శనివారం,ఆదివారాలు వస్తే శాంషీ గూడ నుండి ఎల్లమ్మబండ కు వెళ్లడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుందని ఆరోపించారు. శిల్ప బృందావన్ నివాసాలు అన్ని హెచ్ఎండిఏ లేఔట్ తో ఏర్పాటుచేసి గేటెడ్ కమ్యూనిటీ అంటూ రహదారిని మూసివేసారని అన్నారు. అదేవిధంగా సాయి హిల్స్ వాసులు కూడా రోడ్డు పై గోడ నిర్మాణం చేపట్టడం పైన ఇప్పటికే డిప్యూటీ కమిషనర్లకు ఉన్న అధికారులకు ఫిర్యాదు చేశామని అన్నారు. తమకు స్పీకింగ్ ఆర్డర్లలో తోపాటు వీటిని తొలగించాలని ఆదేశాలు ఉన్న ఎవరూ పట్టించుకోకపోవడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను సైతం ఆశ్రయించి ఫిర్యాదు చేశామని తెలిపారు. వీటి పైన విచారణ జరిపి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి ఈ రోడ్డును ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని దీని ద్వారా మియాపూర్ నుండి వచ్చేవారు నేరుగా గాజులరామారం వెళ్లేందుకు వీలు ఉంటుంది అని తెలిపారు.

## పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ పంజా

**లంచం తీసుకుంటూ దొరికిపోయిన ఆర్ఐ రిచర్డ్ సైమన్**
**కార్యాలయంలో రికార్డుల క్షుణ్ణంగా పరిశీలన.**

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ంఅః) అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడులు రెవెన్యూ వర్గాల్లో తీవ్ర కలకలం రేపాయి. ఒక వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేసిన ఘటనలో పెద్దేముల్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) రిచర్డ్ సైమన్ అధికారులకు చిక్కారు.గుడిమల్కాపూర్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి తన మోటేషన్ ఫైల్ (ఓబీబిజీబితినీని ఈతిశ్రీవ) ప్రక్రియ పూర్తి చేయించుకోవడానికి ఆర్ఐ రిచర్డ్ సైమన్‌ను సంప్రదించారు. ఇందుకు గాను ఆర్ఐ రూ. 15,000 లంచం డిమాండ్ చేశారు. బాధితుడి నుంచి ఫిర్యాదు అందుకున్న ఏసీబీ రంగారెడ్డి రేంజ్ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు నిర్వహించారు. లంచం తీసుకుంటుండగా రిచర్డ్ సైమన్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ ఘటన నేపథ్యంలో పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. కార్యాలయంలోని పలు కీలక రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, ధరణికి సంబంధించిన వ్యవహారాలు, ఇతర అవకతవకలపై ఆరా తీస్తున్నారు.

## నడి రోడ్డుపై పసికందు మృతదేహం కలకలం

**ఆదిలాబాద్ :** గుడిహత్నూర్ మండల సమీపంలో జాతీయ రహదారి పక్కన మగ పసికందు మృతదేహం లభ్యమైంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో, ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పసికందును ఎవరైనా కావాలనే వదిలేశారా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## తమిళనాడు ఎన్నికల బిజెపి ఎస్సీ మోర్చా కో-ఇంచార్జ్ గా 'ఎస్. కుమార్' నియామకం

**హైదరాబాద్ :** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శిగా కొనసాగుతున్న 'శ్రీ ఎస్. కుమార్' గారికి పార్టీ కీలక బాధ్యతలను అప్పగించింది. తమిళనాడులో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని, ఆ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఎన్నికల సహ-ప్రభారీ (కో-ఇంచార్జ్) గా ఆయనను నియమిస్తూ బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య ఉత్తర్వులు జారీ చేశారు. తమిళనాడుతో పాటు పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి, కేరళం రాష్ట్రాలకు కూడా ఎస్సీ మోర్చా తరపున ప్రభారీలను, సహ-ప్రభారీలను నియమించారు. ఇందులో భాగంగా తమిళనాడు రాష్ట్రానికి ప్రభారీగా శ్రీ శంభునాథ్ తుండియా గారిని, సహ-ప్రభారీలుగా ఎస్. కుమార్ ని మరియు ఎస్. మునిస్వామి (మాజీ ఎంపీ) గారిని నియమించారు.ఎస్. కుమార్ గత కొంతకాలంగా ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారు. ఆయన పనితీరును గుర్తించిన పార్టీ నాయకత్వం, తమిళనాడు ఎన్నికల్లో ఓటర్లను సమన్వయం చేసుకుంటూ, పార్టీ విజయానికి వ్యూహరచన చేసేందుకు ఈ కీలక బాధ్యతను కట్టబెట్టింది. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ నాయకత్వానికి ఎస్. కుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నటనపై ప్రేమతోనే అలా అడిగేదాన్ని



సరైన సమయం వచ్చినప్పుడు.. ఎంత కష్టమైనా పడి హిందీ, దక్షిణాది చిత్ర పరిశ్రమల్లో నా కెరీర్‌ను బ్యాలెన్స్ చేసుకోవాలనుకుంటున్నానని అంటోంది అందాల తార మృణాల్ ఠాకూర్. గుర్తుండిపోయే పాత్రల్ని ఎంచుకోవడంలో ముందు వరుసలో ఉండే నాయిక ఈమె. గతేడాది 'సన్ ఆఫ్ సర్దార్ 2'తో సందడి చేసిన మృణాల్.. 2025 కన్నా రెట్టింపు ఉత్సాహంతో ఈ సంవత్సరంలో సందడికి రంగం సిద్ధం చేసుకుంటోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ తన సినీ కెరీర్ గురించి కొన్ని కబుర్లు పంచుకుంది 'నేను కెరీర్ ప్రారంభించినప్పుడు.. ఇలా చేయాలి.. అలా చేయాలి అని నా ప్రణాళికలో చాలా విషయాలు ఉండేవి. కానీ అప్పుడు వాటికి అనుకూలమైన పరిస్థితులు లేవు. ఉత్తరాది, దక్షిణ చిత్రాల మధ్య కెరీర్‌ను బ్యాలెన్స్ చేస్తూనే ముందుకు వెళ్లాలనుకుంటున్నా. తమిళ పరిశ్రమలోకి కూడా అడుగుపెట్టాలనే ఆలోచన ఉంది. చాలా కథలు వింటున్నాను. మంచి స్క్రిప్ట్ కోసం ఎదురుచూస్తున్నా. అయినా నాకు భాషతో అవసరం లేదు. భావోద్వేగాలే ముఖ్యం. ఉత్తమ కథలు దొరికినప్పుడు వివిధ భాషల్లో పని చేయాలని కోరుకుంటున్నా". 'చిత్రపరిశ్రమలోకి బయటి వ్యక్తిగా అడుగుపెట్టడం, అవకాశాలు అందుకోవడం సవాలుతో కూడుకున్న పని. బాలీవుడ్‌లో నా తొలినాళ్లు చాలా కష్టంగా గడిచాయి. కాలక్రమేణా.. ఆ అడ్డంకులను దాటుకొని నటిగా ఎదగడానికి అవకాశాలను ముందుగానే వెతకడం నేర్చుకున్నా. నేను నటించిన 'దో దీవానే సెహర్ మే' నా దగ్గరికి అలా వచ్చిన సినిమానే. ఈ చిత్ర దర్శకుడు రవి ఉద్యవార్‌ని నేరుగా సంప్రదించాను. 'మామ్' చూసిన తర్వాత 'నేను మీతో పనిచేయాలనుకుంటున్నా'నని చెప్పా. ఇలా చొరవ తీసుకొని అడగడం కొత్త కాదు. నిజానికి నేను పని కోసం సంప్రదించిన మొదటి దర్శకుడు ఆదిత్య ధర్. అవకాశాలు నాకంత తేలికగా రాలేదు. వాటిని సృష్టించుకోవాలి. వెంబడించాలి. దర్శకులు నా ముఖం చూసేలా చేసుకోవాలి. అయినా ఇలాంటి పనులు చేయడానికి నేను సిగ్గుపడను.



# 'యూత్' తెలుగు ట్రైలర్ రిలీజ్

తమిళ నటుడు కరుణాస్ వారసుడు కెన్ కరుణాస్? హీరోగా పరిచయమవుతున్న చిత్రం యూత్. ఈ మూవీకి కెన్ కరుణాస్ స్వీయ దర్శకత్వం వహించడం విశేషం. జీవీ ప్రకాశ్ కుమార్ పైసా పారితోషికం తీసుకోకుండా ఫ్రీగా సంగీతం అందించాడు. ఇటీవలే తమిళ ట్రైలర్ రిలీజ్ చేయగా మంచి స్పందన లభించింది. తాజాగా యూత్ తెలుగు ట్రైలర్ వదిలారు. 'మీకు పుట్టినవాడు సాధారణమైన అబ్బాయి కాదు మేడమ్.. ఆ దేవుడే మీకు బిడ్డగా పుట్టాడు. వాడిని బ్యాడ్ బాయ్స్‌తో చేరనివ్వకండి' అన్న సంభాషణతో వీడియో మొదలవుతుంది. తీరా హీరో.. తనను ముగ్గురమ్మాయిలు ప్రేమిస్తున్నారని తెగ సంబరపడిపోతాడు. ఫైటింగ్, లవ్, కామెడీకి ఏమాత్రం కొదవ లేనట్లుగా చూపించారు. ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారెంటీ అనేలా ట్రైలర్ కట్ చేశారు. ఈ సినిమా మార్చి 26న విడుదల కానుంది.

# శర్వాకు జోడీగా టాలీవుడ్ బుట్టబొమ్మ!





చార్మింగ్ స్టార్ శర్వా నంద్ ప్రస్తుతం 'భోగి'తో బిజీగా ఉన్నాడు. ఈ భారీ పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామాకు సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నాడు. శర్వా కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన వెంచర్‌లలో ఒకటిగా రూపొందుతోన్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన పలు అప్డేట్స్ సూపర్ బజ్ క్రియేట్ చేశాయి. ఇక ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. శర్వా మరో చిత్రానికి సిద్ధం అయ్యాడు. ఈ మేరకు దర్శకుడు శ్రీను వైట్లతో చేతులు కలిపాడు.శర్వానంద్, శ్రీను వైట్ల కాంబోలో వస్తున్న ఈ క్లీన్ ఎంటర్టైనర్, సైన్స్ ఫిక్షన్ మూవీలో ఇండస్ట్రీలో హ్యాపెనింగ్ కమెడియన్స్ వెన్నెల కిషోర్, సత్య, బుల్లి రాజు కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రజెంట్ స్క్రిప్ట్ వర్క్ జరుగుతుండగా.. జూన్ లేదా జులై నుంచి షూటింగ్ ఉండచ్చని ఫిలిమ్ వర్గాల నుంచి టాక్. 2027 సంక్రాంతి టార్గెట్‌గా రూపొందబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ వచ్చింది. ఇందులో ఫీమేల్ లీడ్ కోసం టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డేను సంప్రదించగా.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిస్తుంది. అనుకున్నవి అనుకున్నట్లు జరిగితే త్వరలోనే దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# ఆగిపోయింది అనుకున్న సినిమా మళ్లీ స్టార్ట్

గత కొంతకాలంగా వరుస పరాజయాలు చవిచూస్తున్న మ్యాచో స్టార్ గోపిచంద్ ప్రజెంట్ ఒక సాలిడ్ హిట్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలోనే ప్రస్తుతం సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకోగా.. ఇప్పుడు తన తదుపరి చిత్రంపై ఫోకస్ పెట్టాడు. డెబ్యూ డైరెక్టర్ కుమార సాయి దర్శకత్వంలో గోపీచంద్ 2025లో ఒక ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం గ్రాండ్‌గా లాంచ్ అయినప్పటికీ.. కొన్ని అనివార్య కారణాల చేత ఆగిపోయింది. ఇక ఈ సినిమా పూర్తిగా ఆగిపోయిందని భావించారు. కానీ తాజాగా ఈ మూవీకి సంబంధించిన అప్డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమా అనౌన్స్ చేసిన నిర్మాణ సంస్థ నుండి రాబోతున్న నాగచైతన్య చిత్రం 'వృషకర్మ' షూటింగ్ పూర్తి కావడంతో.. మేకర్స్ ఇప్పుడు గోపీ చంద్ సినిమాపై ఫోకస్ పెట్టారట. దీంతో ఆగిపోయిన ఈ ప్రాజెక్టు ఇప్పుడు మళ్లీ పట్టాలెక్కడానికి సిద్ధమైందని తెలుస్తుండగా.. తాజా షెడ్యూల్ విదేశాల్లో ప్లాన్ చేశారు మేకర్స్. ఈ సంవత్సరం చివరి వరకు షూటింగ్ పనులు పూర్తి చేసుకుని 2027లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నారట. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన న్యూస్ వైరల్ అవుతుండగా.. ఆగిపోయింది అనుకున్న ప్రాజెక్టు మళ్లీ స్టార్ట్ కావడంతో గోపీ చంద్ అభిమానులు ఖుష్ అవుతున్నారు.



# 'ధురంధర్ 2' తెలుగు ప్రీమియర్లు క్యాన్సిల్?.. అసలు కారణం ఇదే!

బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ దర్శకత్వంలో రాబోతున్న భారీ యాక్షన్ ఎంటర్టైనర్ 'ధురంధర్: ది రివెంజ్' తెలుగు ప్రీమియర్ల కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిరాశ ఎదురైంది. కంటెంట్ డెలివరీలో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా నేడు (మార్చి 18) ప్లాన్ చేసిన అన్ని తెలుగు వెర్షన్ పెయిడ్ ప్రీమియర్ షోలను అధికారికంగా రద్దు చేశారు. ఇప్పటికే బుక్‌మైషో, పేటీఎం వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఈ షోల బుకింగ్స్‌ను తొలగించడమే కాకుండా, టికెట్లు కొనుగోలు చేసిన ప్రేక్షకులకు పూర్తి మొత్తాన్ని వెనక్కి ఇచ్చే రీఫండ్ ప్రక్రియను కూడా నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సాంకేతిక ఇబ్బందుల ప్రభావం కేవలం తెలుగు మరియు ఇతర ప్రాంతీయ భాషా ప్రీమియర్లపైనే పడగా, హిందీ వెర్షన్ కంటెంట్ అందుబాటులో ఉండటంతో నగరంలోని కొన్ని ప్రధాన మల్టీప్లెక్స్‌లలో హిందీ షోలు యథావిధిగా కొనసాగే అవకాశం ఉంది. సుమారు 3 గంటల 49 నిమిషాల సుదీర్ఘ నిడివితో, 'ఏ' సర్టిఫికేట్ పొందిన ఈ భారీ చిత్రం రేపు ఉదయం నుంచి ప్రపంచవ్యాప్తంగా అన్ని భాషల్లో ప్లాన్ చేసిన విధంగానే గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రీమియర్ షోల రద్దుతో నిరాశ చెందిన ప్రేక్షకులు తమ రీఫండ్ స్టేటస్ గురించి సంబంధిత యాప్స్ లేదా థియేటర్ యాజమాన్యాన్ని సంప్రదించాలని చిత్రబృందం సూచించింది.

Editor, Publisher & Owner by Reddy Shekar, 3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463